సంపుటం 12 సంచిక 346

రిజిస్టర్ నం, H 45; స్థాపితము 1925

గోలకొండపత్రిక

11-12-1959 హైద్రాబాదు. శుక్రవారం

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డిఎం.ఏ

4 పేజీలు 7 నయాపైసలు

101079

స్వతంత్రపార్టీ నుండి సంయుక్త కార్యదర్శి రాజీనామా

హైద్రాబాదు, డిసెం 10: స్వతంత్రపార్టీ సంయుక్త కార్యదర్శిగా నిన్ననే ఎన్నికైన శ్రీ వై.వి. కృష్ణస్వామి యీవేళ తన పదవికి పార్టీ సభ్యత్వానికి కూడా రాజీనామా ఇచ్చి యీ సాయంత్రమే విమానంలో మద్రాసు వెళ్ళిపోయారు. స్వతంత్రపార్టీ సేంద్ర స్థానాన్ని తొలగించి మార్చడానికి నిర్ణయిస్తూ పార్టీ వ్యవహారాల్ని రాజాజీ దృష్టినుండి దూరం చేయడం తన కిష్టంలేదని ఆతడు ప్రకటించాడు. స్వతంత్రపార్టీ జనరల్ కౌన్సిల్ సమావేశాలు నేటితో ముగిశాయి. ఈ సారి సమావేశం మార్చి నెల ప్రథమములో ఢిల్లీలో జరగడానికి రాష్ట్రాలిరంగా నిర్ణయింపబడింది.

అల్లర్లవల్ల మైసూరు, బెంగుళూర్లలో 2 లక్షలు నష్టం

బెంగుళూరు, డిసెం 10: అంతర్విశ్వ విద్యాలయ యువజనోత్సవాల సందర్భంగా గత రెండు దినాలు మైసూరు, బెంగుళూరు నగరాలలో జరిగిన విద్యార్థుల అల్లర్లవల్ల ఉభయ నగరాల్లో సంభవించిన స్థిర నష్టం విలువ 2 లక్షలు ఉంటుందని మైసూరు ముఖ్యమంత్రి శ్రీ బి.డి. జత్తి నేటిరాత్రి శాసనసభలో తెలిపారు. ఈవేళ మాత్రం మైసూరులో ప్రశాంతత ఏర్పడింది. బెంగుళూరులో మాత్రం ఇంకా రాళ్ళు రువ్వడాలు సాగాయి; 40 బస్సులు నేడు రోడ్డుగొట్టబడ్డాయటకూడా.

అనుభవనీయ భవిష్యత్తుకోసం కృషిచేస్తానని ఐక్ వాగ్దానం

తెలిసికూడా లంచగొండుల్ని ప్రభుత్వం శిక్షించలేకపోతున్నది

శాసనసభలో ముఖ్యమంత్రి ఒప్పుకోలు: ఉద్యోగులపై ఆరోపణల విచారణకు ట్రిబ్యునల్ ఏర్పాటునుగూర్చిన బిల్లు ఆమోదం

హైద్రాబాద్, డిసెంబర్ 10

"అవినీతిపరులుగా ఉన్న ప్రభుత్వోద్యోగుల విషయం ప్రభుత్వానికి తెలిసినప్పటికీ కూడా యిప్పటి రాజ్యాంగావకాశాల్నిబట్టి గట్టిచర్యలు తీసుకొనే వీలులేక పోతున్నది. వెయ్యిమంది లంచగొండి ఉద్యోగుల్లో పదిమందిమీదకూడా విచారణకు అవకాశం ఉండడంలేదు; ఆ పదిమందైనా శిక్షకు పాత్రులవుతారో లేదో చెప్పలేము" అని నేడు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి శాసనసభలో ప్రకటించారు.

ఆంధ్రప్రదేశ్ సివిల్ సర్వీసు (క్రమశిక్షణ ట్రిబ్యునల్) బిల్లుపై చర్చకు శాసనసభలో ముఖ్యమంత్రి శ్రీసంజీవరెడ్డి జవాబిస్తూ అవినీతిపరులైన ప్రభుత్వోద్యోగులను శిక్షించడానికి అనువుగాలేని రాజ్యాంగపు అంశాలను సవరించడానికి కేంద్రం ఆలోచిస్తున్నదనికూడా అన్నారు.

నేడు రాష్ట్ర శాసనసభ ఆమోదించిన బిల్లుప్రకారము ప్రభుత్వోద్యోగులపై క్రమశిక్షణవ్యవహారాల విచారణకు ట్రిబ్యునల్ ఏర్పాటునకు అవకాశము ఏర్పడుతున్నది.

చర్చ సందర్భముగా శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు కమ్యూ. ట్రిబ్యునల్ తీర్పుపై అపీలు అవకాశము అటు ఉద్యోగికి ఇటు ప్రభుత్వానికి కూడా ఉండేట్లు బిల్లుతయారుకావాలన్నారు. శ్రీ ఎమ్. రాజేశ్వరరావు -స్వ- ఏ ఉద్యోగిపైనగాని ఆరోపణలువస్తే ట్రిబ్యునల్ కు నివేదించేముందు వాటి నిజానిజాల్ని గురించి ప్రాథమిక విచారణ జరిపించాలనీ ట్రిబ్యునల్ తీర్పును ప్రభుత్వము మన్నించాలనీ ట్రిబ్యునల్ తీర్పుపై అపీలు అవకాశము ఉద్యోగికి ఉండాలనీ అన్నారు.

శ్రీ సంజీవరెడ్డి జవాబిస్తూ ప్రతి ఆరోపణను ట్రిబ్యునల్ కు నివేదించడము జరుగుతుందనుకోరాదనీ గట్టిగా విచారించి నిజమని తేలిన ఆరోపణపైనే ట్రిబ్యునల్ పని చేస్తుందనీ అన్నారు. ప్రభుత్వాలవారి సవరణలు త్రోసిపుచ్చబడిన పిమ్మట బిల్లు ఆమోదింపబడినది.

పబ్లిక్ లైబ్రరీల బిల్లు

అసంపూర్తి చర్చ

ఆంధ్ర-తెలంగాణప్రాంతాల్లో విడివిడిగా అమల్లోఉన్న చట్టాల్ని ఏకీకృతంచేస్తూ విద్యామంత్రి శ్రీపట్టాభిరామారావు ప్రవేశపెట్టిన పబ్లిక్ లైబ్రరీల బిల్లుపై యీవేళ శాసనసభలో అసంపూర్తి చర్చ జరిగింది. నిపుణుల అభిప్రాయాన్నీ గమనిస్తూ 1957లో ఏర్పాటైన నిపుణుల కమిటి తయారుచేసిన ముసాయిదాబిల్లు ఆధారంగా యీబిల్లు ప్రవేశపెట్టబడింది.

ఈబిల్లు ప్రకారం ప్రత్యేకంగాపబ్లిక్ లైబ్రరీలశాఖ ఒకటి ఏర్పాటు కావాలని తలపెట్టబడుతున్నది. అంతేకాక రాష్ట్ర శాసనసభ్యులు, రాష్ట్రగ్రంథాలయ సంఘం జంటనగరాల కార్పొరేషన్లకు ప్రాతినిధ్యమిస్తూ రాష్ట్ర గ్రంథాలయ కమిటీ ఏర్పాటుకూడ ఉద్దేశించబడింది. ఆస్తిపన్ను లేదా ఇంటిపన్నుపై రూపాయికి 4 నయాపైసల చొప్పున లైబ్రరీ పన్ను విధించడానికి బిల్లులోఅవకాశం ఇవ్వబడింది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (స్వ) చర్చను ప్రారంభిస్తూ ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ చైతన్యానికి మూలం గ్రంథాలయోద్యమమేనని ప్రతి గ్రామానికీ ఒక గ్రంథాలయము ఏర్పడేట్లుగా బిల్లు ఉద్దేశింప బడాలనీ అన్నారు. శ్రీ కల్లూరు సుబ్బారావు (కాం) లైబ్రరీ శాఖకు గాను ప్రత్యేకం ఒక డైరెక్టరు ఏర్పాటు కావాలన్నారు. కొందరు సభ్యులు "ప్రతి గ్రామానికీ లైబ్రరీ" అనే ఉద్యమము సాగాలనికోరగా మరికొందరు బిల్లును సెలక్టు కమిటీకి నివేదించాలన్నారు. లైబ్రరీ భవనాల నిర్మాణానికి ప్రభుత్వం గ్రాంట్లు ఇవ్వాలని శ్రీ నాగిరెడ్డి (కమ్యూ) కోరారు.

చర్చకుజవాబిస్తూ శ్రీపట్టాభిరామారావు నిపుణుల సలహా సమాలోచనల ఫలితంగా తయారయిన యీబిల్లు ఉద్దేశం "గ్రామానికొక గ్రంథాలయము" అన్న లక్ష్యం సాధించడమే నన్నారు. బిల్లును సెలక్టు కమిటీకి పంపాలన్నసవరణ వీగిపోయింది. రేపు క్లాజువారీ చర్చ జరుగుతుంది.

కామన్వెల్తు ప్రధానుల సమావేశం

మే 8న నిర్ణయిస్తూ తెలివిడి

లండన్, డిసెం 10

కామన్వెల్తు ప్రధానుల సమావేశం జరుపడానికి మే 8వ తేదీని తాత్కాలికంగా నిర్ణయించి కామన్‌వెల్తు ప్రభుత్వాలకు తెలియజరచినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తున్నది.

అదే సమయానికి పాశ్చాత్యప్రముఖుల శిఖరాగ్ర సమావేశము జరిగేట్లయితే యీ తేదీ మార్చవలసి ఉంటుందట.

రైలు స్టేషన్లలో "జనతా భోజనం"

న్యూఢిల్లీ, డిసెంబరు 10

ఉత్తర రైల్వేలోని ఢిల్లీ, పఠాన్‌కోట్, మీరాదాబాద్, జలంధర్ సిటి, తుంగ్లా, అలహాబాదు, కాన్పూరు, వారణాసి స్టేషన్‌లలో 62 నయాపైసల ఖరీదు చేసే జనతాభోజనాన్ని ప్రయోగాత్మకంగా విక్రయించడం ప్రారంభించారనీ, ఒక పళ్ళెంలోపప్పు, ఒక కూర, ఒక పచ్చడి, 12 ఔన్సుల అన్నం యీ డబ్బుకు సరఫరా చేస్తారనీ ప్రస్తుతం శాకాహారం మాత్రమే అమ్ముతున్నారనీ రైల్వేశాఖడిప్యూటీ మంత్రి, శ్రీ పానవాజ్‌ఖాన్ రాజ్యసభలో శ్రీ జుగుల్ కిశోర్ అడిగిన ప్రశ్నకు జవాబిచ్చారు.

స్వతంత్రపార్టీ ధోరణి:

సోషలిజంవల్ల ఉత్పత్తి పెరగదు

ప్రభుత్వపు పొరబాట్లుదిద్దడానికే తప్ప పదవుల కోసం తమపార్టీ ఏర్పడలేదని రాజాజీ

హైద్రాబాద్, డిసెం 10

ఒకేపార్టీ అధికారంలోఉండి ఆపార్టీనియమించినఅధికారులే ప్రజలజీవితాల గమనానికి నిర్దేష్టులై వ్యక్తిస్వాతంత్ర్యంమృగ్యంకాగల టోటలిటేరియన్ వ్యవస్థకు దారితీయగల సోషలిజంవల్ల యీనాడు భారతదేశపు ప్రధాన సమస్య అగు ఆహార సమస్య పరిష్కారం కాకపోగా సమాజంలో వర్గవిద్వేషాలు పెల్లుబికి ఉత్పత్తి కుంటుపడుతుందని నేటి సాయింత్రం స్వతంత్రపార్టీ స్థాపకుడు రాజాజీ ఒక బహిరంగ సభలో పేర్కొన్నారు.

స్వతంత్రపార్టీ జనరల్ కౌన్సిల్ ద్విదిన సమావేశాలు నేటితో ముగిసిన సందర్భంగా ప్రతాపగిర్జీకోటలో జరిగిన బహిరంగసభకు ఆచార్య ఎన్. జి. రంగా అధ్యక్షత వహించారు. రాజాజీ ఆంగ్ల ప్రసంగాన్ని డా॥ ఎం. చెన్నారెడ్డి తెనిగించారు.

సోషలిజం నిజమైన సౌఖ్యానికిదారి తీసేట్లయితే తాను వ్యతిరేకించేవాడినికానని రాజాజీ తన ప్రసంగంలో పేర్కొన్నారు.

వ్యవసాయ విధానం

వ్యవసాయంలో యాజమాన్యం రైతుకే ఉండాలంటూ రాజాజీ తన పాలాన్ని ఎలా పండించుకోవాలో రైతుకు తాసిల్దారు, రెవిన్యూ ఇనస్పెక్టరూ, అమెరికన్ నిపుణుడూ చెప్పాల్సిన అవసరం లేదనీ పాతవిధానాన్ని మార్చబూనడం మూర్ఖత అనీ ప్రస్తావించారు. రైతులంతా అధికసంఖ్యలో సహకార సంఘాలుగా ఏర్పడినంత మాత్రాన వారంతా కలిసికేవ్యంచేసేందుకు వలసినంత భూమి ఉండవద్దా అనికూడా ఆయన ప్రశ్నించారు.

ప్రథమాశయం

ముందేమిజరుగుతుందోఅన్న అనిశ్చిత వాతావరణంలో ఉంటున్న దుకాణదారుకు, వ్యాపారస్తునికి, వృత్తి నిపుణునికీ తగు స్థిరత్వాన్ని కల్పించి స్వాతంత్ర్యాన్ని సాధించడమేస్వతంత్రపార్టీ ప్రథమాశయమని రాజాజీ ప్రకటించారు. భూమికమతాల స్థిరీకరణ వాతావరణంలో భూమి విలువ తగ్గిపోయిందన్నారు. ప్రభుత్వపు యీ తప్పుదార్లవల్ల తప్ప ఎవరో మంత్రి కావడంకోసం స్వతంత్రపార్టీ ఏర్పడ లేదని రాజాజీ వివరించారు. కమ్యూనిస్టుపార్టీని మించి స్వతంత్రపార్టీని గూర్చే నెహ్రూ ప్రసంగిస్తుండడమే తమ పార్టీ ప్రాబల్యానికి ఒక నిదర్శనమని రాజాజీ ఉదాహరించారు. స్వతంత్రపార్టీకి బాగా డబ్బు ఉందనీ అందరికీ పంచుతున్నదనీ పత్రికల్ని కొనివేస్తున్నదనీ ఆరోపించడము పొరబాటంటూ పత్రికలు ప్రజాభిప్రాయదర్పణాలూ, అద్దంముందు నిలబడి మన వికృతరూపము కనిపిస్తే అద్దాన్ని తిట్టి లాభముంటుందా అని రాజాజీ అన్నారు. పత్రికల్లో కూడా నిర్భయముగా విమర్శించేవి చాలా తక్కువగా ఉన్నాయి. అందుకే అవి ఉపన్యాసాలు మాత్రము ముద్రించి విమర్శలు మానివేస్తున్నాయి. కాబట్టి ప్రభుత్వ ప్రభావము పత్రికలమీద ఉంటున్నది. ఈ భయాన్ని తొలగించాలి. ప్రభుత్వాన్ని అధికారుల్ని చూస్తే భయపడాల్సింది నేరస్తుడుగాని నిజాయితీపరుడు కాదు అని రాజాజీ అన్నారు.

మద్య నిషేధం

ఆయన ప్రసంగము ముగించిన తరువాత ప్రేక్షకులనుండి ఒకరు మద్యపాన నిషేధముపై పార్టీ విధానాన్ని కోరగా త్రాగరాదనే పార్టీ కోరుతుందని రాజాజీ అన్నారు.

ఎన్ని రాజకీయ పరిణామాలను అనుభవించినప్పటికీ హైద్రాబాదు నగరపు మిశ్రమ సంస్కృతి చెడరాదనీ యీ మిశ్రమ సంస్కృతి కేంద్రముగానే హైద్రాబాదు మనగలగాలనీ రాజాజీ ఆశించారు.

నైనాతోవచ్చిన వివాదం

తాను ప్రధానినెహ్రూ అనుసరించే విదేశాంగ విధానాన్నీ కూటమి వ్యతిరేక విధానాన్నీ అభిమానించేవాడనైనప్పటికీ యీనాడు నెహ్రూనుకాదని నెహ్రూకు భారతదేశానికీ నైనా ద్రోహంచేస్తున్న పరిస్థితుల్లో ఇండియా ఒంటరిగా నిలిచి లాభం ఉండదనీ ఇతరులతో సమాలోచించి సహాయం పొందాల్సిందేనని రాజాజీ బహిరంగసభలో అన్నారు. నైనా వ్యవహారములో రష్యా పల్లెత్తుమాట అనలేదు. అమెరికాతో శాంతిపద్ధతి క్లిష్టం కాకుండా ఉండేందుకుమాత్రమే రష్యాసమస్యను మరింత క్లిష్టం చెయ్యకుండా ఊరుకుంది. కమ్యూనిస్టు రాజ్యాలన్నీ కలిసే ఏపనైనా చేస్తాయి. నీవనినువ్వుచేసుకుపో, కాని మా జోక్యాన్ని మాత్రం ఆశించవద్దు అని రష్యా నైనాకు చెప్పి ఉంటుంది. ఈ స్థితిలో ఇండియా ఒంటరిగా నిల్చి లాభంలేదు అని రాజాజీ తన ప్రసంగంలో వివరించారు.

ప్రతాపగిర్జీ కోటలో ఈ బహిరంగ సభకు నేడు ప్రజలు చాల మంది హాజరయ్యారు.

నిరాయుధీకరణ యీయుగం నినాదం అని ప్రకటన

పార్లమెంటు ఉభయసభలసంయుక్తసమావేశంలో అమెరికా అధ్యక్షుని తొలిప్రసంగం

"మానవజాతి అంతా భారత దేశానికి ఋణపడి ఉంది"

న్యూఢిల్లీ, డిసెం 10

ప్రపంచంలో ప్రతి పురుషుడు,స్త్రీ, బాలురందరికీ అనుభవయోగ్యమైన భవిష్యత్తును సాధించేందుకు శాంతి-స్వాతంత్ర్య-ప్రతిష్ఠలమార్గంలో ముందంజ వేసేందుకు తాను ఇతరులతో చేతులు కలిపి చేయగలిగిన కృషి అంతా చేస్తానని యీవేళ పార్లమెంటు ఉభయసభల సంయుక్త సమావేశంలో ప్రసంగిస్తూ అమెరికా అధ్యక్షుడు ఐసెన్ హోవర్ వాగ్దానం చేశాడు.

భారత రాజధాని నగరానికి నిన్న వచ్చిన తరువాత ఐసెన్ హోవర్ ప్రసంగించడం ఇదే ప్రథమం.

నైనా దురాక్రమణను గురించిన ప్రస్తావించి ఐసెన్ హోవర్ "యీ సమస్యతో ఆందోళన చెందుతున్న మీకందరకు చెబుతున్నాను, అమెరికా చారిత్రక కారణాలవల్లస్వతఃగా కూడా సమస్యల పరిష్కారానికి బల ప్రయోగాన్ని మనుపు ఖండించింది, యీనాడు ఖండిస్తున్నది" అన్నాడు.

సమర్థవంతంగా పరస్పరం పరిశీలనకు అనువైన పద్ధతిని నిరాయుధీకరణను అమెరికా ఎల్లప్పుడూ కోరుతున్నదని కూడా ఐక్ ప్రకటించాడు. పార్లమెంటు సెంట్రల్ హాలులో జరిగిన యీ సమావేశానికి రాయబారులు, ఉన్నతాధికారులు, ప్రముఖులు నిండిపోయారు. ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్, లోకసభ స్పీకర్ శ్రీ అనంతశయన అయ్యంగార్, ప్రధాని శ్రీ నెహ్రూలు స్వాగతమిచ్చి వెంటకొనిరాగా ఐక్ సమావేశ వేదిక మీదికి రాగానే పార్లమెంటు సభ్యులంతా హర్షధ్వానాలు చేశారు.

యావత్తు దేశాలూ ప్రపంచమందు కంటోలుకు లోబడిఉంటూ నిరాయుధీకరణకు పూనుకోవడం యీ యుగానికి తప్పనిసరి వ్యవహారం అని ఐక్ పేర్కొనగా హర్షధ్వనులుచెలరేగాయి నిజాయితీ పూర్వకమయిన నిరాయుధీకరణకు గాను అమెరికా ప్రభుత్వము నిర్విరామంగా మార్గాలు వెదుకుతూనే ఉన్నదనీనిరాయుధీకరణద్వారామిగిలే ధనంలో కొంతభాగాన్ని ప్రపంచసమాధాన పునర్నిర్మాణ నిధికి వెచ్చించే ప్రతిదేశంతోనూ చేతులు కలపడానికి అమెరికా తన ప్రజల్ని కోరగలదని ఐసెన్ హోవర్ అన్నాడు. గతించిన గతంమీద ఆధారపడి ఆలోచించేవారే సాయుధీకరణద్వారా యుద్ధాలకు కారకులౌతున్నారని ఐక్ ప్రస్తావించాడు.

మానవజాతిసంక్షేమంకోసంగతంలోని పొరబాట్లమీద ఆధారపడిన అవిశ్వాస దురభిప్రాయాల నిర్మూలనకై ఐదేళ్ళ ప్రణాళికగాని యాభై యేళ్ళ ప్రణాళికగాని మనకక్కర లేదా అని ఐక్ ప్రశ్నించాడు. తీవ్రతల సడలింపును కోరవలదా అని అన్నాడు. ఇవన్నీ ప్రభుత్వాలవల్ల ఏర్పడినవే ఆయాజాతులకే ప్రచారపు బత్తిడుల నుండి స్వాతంత్ర్యం ఉన్నట్లయితే యీవిపరీతాలు సంభవించవు అని ఐక్ అన్నాడు. పరస్పర కృషితో సాధించగల ఉన్నతాశయాల వంకకు ప్రపంచంలోని స్త్రీపురుషులందరూ దృష్టి సాధించగలిగితే భయం, అనుమానం, దురభిప్రాయాల వాతావరణం ఉండబోదని ఐక్ ప్రస్తావించాడు.

తనకీ ఆహ్వానం ఉభయదేశాల స్నేహసద్భావాలకు చిహ్నమని ఐసెన్‌హోవర్ భావించాడు. భారతీయులకు, భారత సంస్కృతికి, మీప్రగతికి,మీస్థయిర్యానికి,స్వతంత్ర దేశాల్లో భారతదేశానికిగల ప్రధాన స్థానానికి అమెరికా అభినందనలు అందజేస్తున్నానని ఐక్ ప్రకటించగాహర్షధ్వనులుచెలరేగాయి మానవజాతి సర్వం భారత భూమికి ఋణపడి ఉందని కూడా ఐక్ పేర్కొన్నాడు. ఇండియా తన ప్రణాళిక విజయం ద్వారా తన నిర్దిష్టపథగామిత్వం ద్వారా, తన ప్రజాస్వామ్య ఆదర్శం ద్వారా అఖిల ప్రపంచానికి స్ఫూర్తి ప్రదంగా నిలుస్తున్నదనిఐసెన్ హోవర్ ప్రశంసించాడు.

డా॥ రాధాకృష్ణన్ స్వాగతోపన్యాసం

భారత ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ స్వాగతోపన్యాసమిస్తూ "ఐసెన్ హోవర్ ఉదాత్త నవప్రపంచ కార్యకర్త" అని ప్రశంసించారు. శాంతి సాధనలో ఆయన ప్రయత్నాలకు ఇండియాహృదయపూర్వకంగాసేయూత నిస్తుందని ప్రకటించారు. ప్రఖ్యాత సైనికాధికారిగా ఐసెన్ హోవర్ యుద్ధంవలని వైపరీత్యాలు బాగాఎరిగినవారు కనుకనే సమస్యా పరిష్కారానికి యుద్ధాలు మార్గం కాదని విశ్వసించారన్నారు. "మిస్టర్ ప్రెసిడెంట్ సైనిక ఒప్పందాలకన్న ఆదర్శబంధాలే బలమైనవి" అని ఉపరాష్ట్రపతి పేర్కొనగా సభ్యులంతా హర్షంప్రకటించారు.

నెహ్రూతో ఐక్ చర్చలు

రాష్ట్రపతి భవన్‌లో డా॥ ప్రసాద్ నివాసస్థలము "ద్వారక" లోని డ్రాయింగ్ రూమ్‌లో యీవేళ నెహ్రూ - ఐక్‌ల చర్చలు ప్రారంభమయ్యాయి. ఐక్ ప్రచార కార్యదర్శి జేమ్స్ హాగర్తీ యీచర్చలు శుభముగానే ప్రారంభమయ్యాయంటూ చర్చలు ఏ అంశాలపై ఏ ధోరణిలో సాగినదీ చెప్పజాలనన్నాడు. చర్చల్లో నెహ్రూ, ఐక్ తప్ప మరెవ్వరూ పాల్గొలేదు.

ఉదయము యీచర్చలఅనంతరము ఐసెన్‌హోవర్ రాష్ట్రపతి భవనానికి వెళ్ళి అక్కడ విందులో పాల్గొన్నారు.

విదేశాంగశాఖ ప్రతినిధి శ్రీ పి. ఏ. మీనన్ ను విలేకరులు ప్రశ్నించగా ఒక్క కాశ్మీర్ సమస్యఏమిటి, ఏవిషయమైనా ఐక్‌తో నెహ్రూ చర్చించే అవకాశము ఉన్నట్లు నెహ్రూయే తెలిపారు కాదా అన్నారు. చర్చల శుభప్రారంభాన్ని ఆయన కూడా పేర్కొన్నాడు.

జేమ్స్ హాగర్తీ నేడుకూడా నిన్నటి స్వాగత విశేషాలను నెమరువేసుకున్నాడు.

నిన్న ఐసెన్‌హోవర్ ఊరేగింపు సందర్భముగా జనము త్రొక్కిసలాటలో క్రిందపడినలిగిపోయి ఒకసబిన్స్ పెట్టెరు, ఒక కానిస్టేబుల్, మరి ఇద్దరు పౌరులు స్పృహ కోల్పోయి పడిఉండగా వారిని ఆసుపత్రికి తరలించినట్లు నేడు తెలిసింది.

ఫిలిప్ నోయల్ బేకరుకు నోబెల్ శాంతి బహుమానం

ఆస్లో, డిసెంబర్ 10

బ్రిటిష్ పార్లమెంటులోని సోషలిస్టు సభ్యుడు ఫిలిప్ నోయల్ బేకర్ (70)కు నేడిక్కడి యూనివర్సిటీ సమావేశ మందిరంలో జరిగినసభలో 1959 నోబెల్ శాంతి బహుమానం అందజేయబడింది స్వీడిష్ పార్లమెంటు ఏర్పాటు చేసిన ఐదుగురు సభ్యుల కమిటీ అధ్యక్షుడు గన్నార్ జాహ్న్ యీ బహుమతి ప్రదానం చేశారు.

అసెంబ్లీ ప్రశ్నోత్తరాలు:

యథేచ్ఛగా ప్రయివేట్ ప్రాక్టీస్ చేసుకోవచ్చు

అయితే డిస్పెన్సరీలు నెలకొల్పరాదని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి వివరణ

హైద్రాబాద్, డిసెం 10

ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వ సర్వీసులో ఉన్న డాక్టర్లు యిష్టమొచ్చినట్లు ప్రయివేటు ప్రాక్టీసు చేసుకో వచ్చు. అయితే వారు క్లినిక్‌లను, డిస్పెన్సరీలనూ నిర్వహించ కూడదు.

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు రాష్ట్ర శాసనసభలో ఒక ప్రశ్నకు జవాబిస్తూ రాష్ట్ర పేకమిటీ సిఫార్సుల్ని ఆమోదించి ప్రభుత్వం పై విధంగా ఉత్తర్వుల్ని జారీచేసిందన్నారు.

తెలంగాణ ప్రాంతంలో ప్రస్తుతం గల ప్రాక్టీసు విధానాన్ని ఆంధ్ర ప్రాంతానికి కూడ విస్తరింప జేయాలని పేకమిటీ పేర్కొన్నది.

ప్రతిపక్ష సభ్యులు అనేక అనుబంధ ప్రశ్నలు వేస్తూ యీ అనుమతి దుర్వినియోగ పర్చబడుతుంది గనుక ప్రయివేటు ప్రాక్టీసును నిషేధించాలన్నారు.

ఆంధ్రలో ప్రయివేటు ప్రాక్టీసును నిషేధించినా యీ దురాచారాన్ని అరికట్టలేక పోయామని ముఖ్యమంత్రి అన్నారు. డాక్టర్లలో నిజాయితీ ఉండాలి. దుర్వినియోగ పర్చడాన్ని నిరోధించేందుకు తగు చర్యల్ని సభ సూచించగల్గితే వాటిని అమలుజరపగలనని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

ప్రాథమిక పాఠశాలలు

విద్యామంత్రి శ్రీ పట్టాభి రామారావు ఒక ప్రశ్నకు జవాబిస్తూ రాష్ట్రములోని ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాలల్ని ప్రభుత్వం తీసుకొనే పనిలో ఉంటూరు జిల్లాలో తప్పపూర్తయిందన్నారు. గుంటూరులో కూడ యీ నెలాఖరులోగా ఆ కార్యక్రమం ముగుస్తుందన్నారు.

స్కాలర్ షిప్‌కు అర్హత

విద్యామంత్రి జె. టి. ఫెర్నాండెజ్ (నామినేటెడ్) ప్రశ్నకు జవాబిస్తూ స్కాలర్ షిప్పును పొందడానికి తండ్రి ఆదాయం రు. 200 కు మించరాదని హరిజనులు, నిమ్నజాతుల వారి విషయంలో నియమాన్ని విధించామన్నారు. తరువాత యిది రు 300కు పెంచబడింది. ఆంగ్లో-ఇండియన్ల విషయమై కూడ అలాగే చేయాలని ప్రభుత్వం సంకల్పిస్తున్నదా అని ప్రశ్నించగా అవునని మంత్రి అన్నారు.

కోతుల ఎగుమతి

కేంద్రం కోతుల ఎగుమతిని క్రమబద్ధం చేసిన విషయమై రాష్ట్ర ప్రభుత్వానికి సమాచారం అందలేదని శ్రీ కాళిరెడ్డి ప్రశ్నకు జవాబిస్తూ ముఖ్యమంత్రి అన్నారు.

వైద్య సంస్థల స్వాధీనం

ఆంధ్ర ప్రాంతంలోని తాలూకా కేంద్రాలలోగల మిగిలిన లోకల్ ఫండ్ వైద్య సంస్థలన్నిటిని 1959-60 సంవత్సరంలోనే స్వాధీన పర్చుకోవాలని ఉత్తర్వులు జారీ చేయబడినట్లు ముఖ్యమంత్రి శ్రీ బస్వారెడ్డి శంకరయ్య ప్రశ్నకు జవాబిస్తూ చెప్పారు.

భూమిశిస్తు బకాయిలు

రెవిన్యూ మంత్రి శ్రీ కొండావెంకట రంగారెడ్డి శ్రీ వేమయ్య ప్రశ్నకు జవాబిస్తూ 1963 ఫస్లీ నాటికి వివిధ జిల్లాలలో భూమిశిస్తు బకాయిల్ని గురించి వివరించారు.

శ్రీకాకుళం రు. 18,34,120 విశాఖపట్నం 17,50,906 తూర్పు గోదావరి 33,02,341, పశ్చిమ గోదావరి 13,30,917,కృష్ణా18,06,803,గుంటూరు 21,85,716, నెల్లూరు 41,59,581, కడప5,46,347,అనంతపురం2,43,013, కర్నూలు 6,16,263, చిత్తూరు 22,27,899, హైద్రాబాద్53,22,201, మహబూబ్‌నగరం 27,45,459, ఆదిలాబాద్ 3,70,248, నిజామాబాద్ 16,83,009, మెదక్ 34,88,061, కరీంనగరం2,06,501,వరంగల్ 5,80,966, నల్గొండ 10,31,434,ఖమ్మం8,57.562.

మొత్తంబకాయిలురు.3,62,89,347.

రోడ్లపరిపోషణ ఖర్చు

పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ పె. వి. నర్సింగరావు శ్రీ వేమయ్య ప్రశ్నకు జవాబిస్తూ 1958-59లో సరాసరిని మైలుకు జాతీయ రహదారికిరు.2,551, రాష్ట్ర రహదారికి రు. 2,315, జిల్లా బోర్డు రోడ్డకు రు. 1,796 చొప్పున పరిపోషణకు ఖర్చయిందన్నారు.

రామగుండం విద్యుచ్ఛక్తి

ప్రస్తుతం రామగుండం థర్మల్ స్టేషన్ నుండి 12,600 కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి అవుతున్నదని శ్రీ చొక్కారావుకు మంత్రి చెప్పారు. సరాసరిని రోజుకు రు. 8,419 ఖర్చవుతున్నది. ఆదాయం రు. 13,200 వస్తున్నది.

హైద్రాబాద్ నగరాభివృద్ధి

హైద్రాబాద్‌నగరాభివృద్ధికి రు.11 కోట్ల ప్రణాళిక రూపొందించబడిందనీ, అది ప్రభుత్వానికి చేరిందనీ స్థానికస్వపరిపాలనా శాఖమంత్రిశ్రీసంజీవయ్యకు బదులు ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి శ్రీ విశ్వేశ్వరరావుకు చెప్పారు. తృతీయ ప్రణాళికలో దాన్ని చేపట్టే విషయమై రాష్ట్రస్థాయిలో నెలకొల్పబడిన కమిటీ పరిశీలించినదన్నారు.

తృతీయ పంచవర్ష ప్రణాళిక ముసాయితాను రూపొందించడానికి యింకాకొంతకాలంపట్టవచ్చునన్నారు

రాష్ట్రంలో ట్రాక్టర్లు

శ్రీ వేమయ్య ప్రశ్నకు వ్యవసాయ మంత్రి శ్రీ తిమ్మారెడ్డికిబదులు విద్యామంత్రి శ్రీ పట్టాభిరామారావు జవాబిస్తూ రాష్ట్రంలో 63చక్రాలట్రాక్టర్లు 51 క్రాలర్ ట్రాక్టర్లు, 93బుల్ డోజర్ యూనిట్లు, 253 ఆయిల్ ఇంజన్ పంపు సెట్లు ఉన్నవన్నారు. అందులో హైదరాబాద్ జిల్లాలో ఎక్కువ ఉన్నవి.

మంత్రి శ్రీమతిటి.లక్ష్మీకాంతమ్మకు జవాబిస్తూ 1959-60లో విదేశమారకం పరిస్థితులలోని చిక్కులదృష్ట్యా బుల్ డోజర్ల కొనుగోలుకు రు. 5లక్షల 80వేలు మాత్రమే కేటాయించబడిందన్నారు.

1958-59లో రాష్ట్రంలో అస్పృశ్యతా నివారణకు కేంద్ర ప్రభుత్వం రు. 5,81,000 యిచ్చిందనీ, 1959-60 లో ఏమీయివ్వలేదనీమంత్రి అన్నారు.

అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనము

హైద్రాబాదు.

1960 జనవరి 1 నుండి, ఫిబ్రవరి 10 వ తేదీవరకు.

ప్రకటన

40 రోజుల ప్రదర్శనకాలమునకు ఎగ్జిబిషన్‌లో శాకాహార, మాంసాహార హోటళ్ళు, తలాన్‌ఘర్స్, ఐస్‌క్రీమ్ మరియు కూల్‌డ్రింక్‌శాలలు, పాన్ షాపులు, సైకిల్ స్టాండ్‌ల ప్రదేశములు ఎగ్జిబిషన్ కార్యాలయమునందు వేలం వేయబడును.

క్రమ సంఖ్య	ప్రదేశము	డిపాజిట్ పైకం	దరఖాస్తులు పంపుటకు ఆఖరు తేది	వేలం తేది
1.	శాకాహార, మాంసాహార హోటళ్ళు.		11-12-59	12-12-59
2.	తలాన్‌ఘర్ నెం. 1 & 2	రు. 1,500/-	సా॥ 5 గం॥	సా॥ 4 గం॥
3.	ఇతర తలాన్‌ఘర్స్	రు. 1,000/-	,,	,,
4.	ఐస్‌క్రీమ్, కూల్‌డ్రింక్ షాపులు	రు. 150/-	,,	,, 12-12-59 సా॥ 4 గం॥
5.	పాన్‌షాప్	రు. 200/-	,,	,,
6.	సైకిల్ స్టాండ్	రు. 50/-	,,	,,
		రు. 1000/-	,,	,,

1. కోరబడిన డిపాజిట్ పైకము వేలం ప్రారంభమునకు 2 గంటల ముందుగా ఎగ్జిబిషన్ కార్యాలయములో చెల్లించవలెను.

2. గెలుపొందిన పాటదారులు పూర్తి పైకమును వేలం ప్రదేశములో చెల్లించవలెను. లేనియెడల ప్రదేశములు తిరిగి వేలంవేయబడును. తి

మత సామరస్యాన్ని పరిపోషించే కమిటీ

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ రంగారెడ్డిచే నియామకం

హైద్రాబాద్, డిసెం 10

రాష్ట్రంలోని మైనారిటీవర్గాలతో సన్నిహిత సంబంధాల్ని కలిగిఉండి మత సామరస్యాన్ని చెడ్డిపోటే ప్రయత్నాల్ని విచ్ఛిన్నం చేయడానికి 23 గురు సభ్యులతో ఒక ఉపసంఘాన్ని ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పిడతల రంగారెడ్డి నియమించారు. అందులో శ్రీయుతులు షేక్ గాలిబ్, దావర్ హుసేన్, అహ్మద్ అలీఖాన్, సుకుర్ బేగ్, రోషనీఖాన్, సర్దార్ చామన్ సింగ్, ఎస్ పి. రాజు, ప్రొ॥గిడియన్, ఉస్మాన్ అలీఖాన్, శ్రీమతి ఆలియా శ్రీమతి పాజహాన్—బేగం ప్రభృతులు ఉన్నారు. కాంగ్రెసు ప్రచారానికి కూడా ఈఉపసంఘం పని చేస్తుంది.

ఎ.ఐ.సి.సి. నిర్ణయానుసారమే ఈ ఉపసంఘం ఏర్పాటుచేయబడింది. శ్రీ యం.ఎం. హాసిం దీనికి కన్వీనరు.

బేసిక్ పాఠశాల ఉపాధ్యాయులకు సూచక పుస్తకాలు

పోటీ ఫలితాల ప్రకటన

న్యూఢిల్లీ, డిసెం 10

బేసిక్ పాఠశాలలోపాధ్యాయులకు ఉపయోగించే సూచక పుస్తకాల రచనా పోటీలో క్రింద పేర్కొన్న వారికి బహుమతులు యివ్వబడును న్నాయనికేంద్రవిద్యామంత్రిత్వ శాఖ ఒకపత్రికా ప్రకటనలో తెలియజేసింది.

బి.ఎల్. షా, ప్రభుత్వ బేసిక్ శిక్షణ కళాశాల, కడియాదాన్, సబ్ కాంతా జిల్లా బొంబాయి రాష్ట్రము 1వ తరగతి ప్రథమ బహుమతి రూ. 1,000 2వ తరగతి పరిగణన బహుమతి రూ. 200, డాక్టర్ డి.వి. ఛిత్ మానే, విద్యాశాఖ డెప్యూటీ డైరెక్టరు, పూనా-1. 1వ తరగతి ద్వితీయ బహుమతి రూ. 750, 2వ తరగతి పరిగణన బహుమతి రూ. 200, త్రిలబ్దుల్ గఫార్ ముఖ్రి అధ్యాపక్ కళాశాల జమియా మిల్లియా యిస్లామియా, జలయానగర్, న్యూఢిల్లీ 1వ తరగతి పరిగణన బహుమతి రూ. 200, శ్రీ ఎమ్.ఆర్. బర్మాకే, అసిస్టెంట్ లెక్చరర్, పట్టభద్రుల బేసిక్ శిక్షణ కేంద్రము, ఘులియా ఖ్యుమఖాండేష్ 4వ తరగతి ద్వితీయ బహుమతి రూ. 850, శ్రీ టి.ఆర్. వెంకట సుబ్రహ్మణ్యం, విద్యాబోధన శాఖోపన్యాసకులు, వివేకానంద బ్రెయినింగు కాలేజి, తిరుపారోయ్‌తురై తిరుచినాపల్లి జిల్లా 5వ తరగతి ప్రథమ బహుమతి రూ. 1,250, శ్రీ ఎ. శక్తివేల్, టీచరు, మోడల్ బేసిక్ స్కూలు, కేర్ ఆఫ్ శ్రీ రామకృష్ణ మిషన్ విద్యాలయ అధ్యాపక కళాశాల, కోయంబత్తూరు జిల్లా 5వ తరగతి ద్వితీయ బహుమతి రూ. 850.

బేసిక్ పాఠశాలలలో పనిచేసే ఉపాధ్యాయులకు తగు సూచనలు యిచ్చే పుస్తకాల రచనను ప్రోత్సహించేందుకుగాను 1958-59 వ సంవత్సరములో యీ పోటీ యేర్పాటు చేయబడింది.

శ్రీ రాజేంద్ర ప్రసాద్ జయంతి

పామర్రు, డిసెం 10

భారత రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్ జన్మదినోత్సవము డిసెంబరు 3 వ తేదీన శ్రీ భారతీ సమితి ఆధ్వర్యమున జరిగింది. సభకు శ్రీ టి. వీరాంజనేయులు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు కోగంటి దుర్గా మల్లికార్జునరావు, చాగంటి శరభయ్య శ్రీ రాజేంద్ర ప్రసాద్ గుణగణములను గానియాడి వారికి దీర్ఘాయుర్యారోగ్యైశ్వర్యములను ప్రసాదింపవలెనని ప్రార్థించారు.

మీ పిల్లలను అదుపులో పెట్టండి

ఒక వేళ వారు పుస్తకమును 15 ఇంచుల ఎడముగా పెట్టి చదువు అభ్యాసముగలవారైన లేక అధికముగా వంగి వ్రాయువారైన మరియు దూరపువస్తువులను కంట్లు చిట్లించి చూచువారైన లేక తీసుమును యెదురుగా పెట్టి చదువు వ్రాయువారైన యీ పద్ధతుల వల్ల కండ్ల చూపులకు నష్టము కలుగును. ఇట్టి పిల్లలకు కాస్త్రం లేక పాలు అధికంగా వాడండి. మరియు వెంటనే ప నేత్ర పరీక్ష కునితో నైన పరీక్ష చేయించండి.

మేనేజర్ బోరూం:

డాక్టర్ లుఖ్మాన్

(నేత్ర పరీక్షకులు)

జనతా ఆప్టీషియన్

నిజాంపాహిరోడ్,

ఫోన్ నెం. 5141 హైద్రాబాద్

స్త్రీలకు పర్దా యేర్పాటు కలదు. కంటి జోడు కొనువారి నుంచి ఫీసు తీసికోనబడదు.

వికారి సం॥ మార్గశిర శు॥ ద్వాదశి
రా 2-43 అశ్విని ప 1-43
ప వ 9-17 మొ: 11-4 వరకు
రా వ 12-29 మొ: 2-16 వరకు
(శాలివాహన శకము: 20-9-1881)
1959 డిసెంబరు 11 శుక్రవారము

నిత్యనూతనత్వము

"నిత్య నూతనత్వ మనునది ఆత్మలక్షణము. మన దేశమునందు 'సనాతనము - సనాతన ధర్మము' అను శబ్దము వాడుకలోనున్నది. కాని సనాతనము అను దానికి 'సనాతనో నిత్య నూతనః' అని వ్యాఖ్యానించ బడియుండెను. సృష్టియందలి నిత్యనూతనత్వమును మన జీవితానుభవములోనికి తెచ్చుకొన్నచో సృష్టితో ఏకరూపమై పోయెదము."

--- వినోబా

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 3280

1959 డిసెంబరు 11

శుక్రవారము

కాంగ్రెసులో సోషలిస్టుల ప్రవేశము

కొంత కాలమునుండి స్థానిక వార్తాపత్రికలలో సోషలిస్టు డెమోక్రాటిక్ పార్టీలోని సోషలిస్టులు కాంగ్రెస్‌లో చేరగలరను వార్తలు ప్రకటితమగుచున్నవి. ఈ పక్షమునుండి కొందరు సభ్యులు కొంతకాలము క్రింద నిష్క్రమించి స్వతంత్రపార్టీలో చేరినతరువాత యీ వార్తలకు హెచ్చు ప్రాధాన్యము కలిగినది. రెండు రోజులక్రింద శ్రీ పి.వి.జి. రాజు గారి నాయకత్వమున సోషలిస్టు డెమోక్రాటిక్ పార్టీలోని సోషలిస్టులు కాంగ్రెస్‌లో చేరినారు. ఈవిధముగా సోషలిస్టు డెమోక్రాటిక్ పార్టీ రద్దుచేయబడినది. కాంగ్రెస్ బలము శాసనసభలో 217 నుండి 231 వరకు పెరిగినది. వీరితోపాటు ముగ్గురు పార్లమెంటు సభ్యులు, యిద్దరు శాసనమండలి సభ్యులు కూడ కాంగ్రెస్‌లో చేరినారు. పదివేల మంది సాధారణసభ్యులతో వేయిమంది క్రియాశీలి సభ్యులతో వీరు కాంగ్రెస్‌లో చేరుట హర్షించదగిన సంగతి. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ పి. రంగారెడ్డిగారు వీరిప్రవేశమును ఆహ్వానించుచు, దీనిని అభినందించియున్నారు. ఈ విధముగా వీరు కాంగ్రెస్‌లో చేరుటకు అనుకూలమైన కృషి గావించిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలంసంజీవరెడ్డిగారు సర్వవిధాల అభినందనీయులు. శ్రీ సంజీవరెడ్డిగారి నాయకత్వమున ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ సువ్యవస్థితమై పటిష్ఠమగుచున్న సత్యము గమనించదగినవిశేషము. అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షులుగా శ్రీ సంజీవ రెడ్డి గారు కాంగ్రెసును యావద్భారత స్థాయిలో పటిష్ఠము గావించగలరని నిస్సందేహముగా ఆశించవచ్చును.

సోషలిస్టుడెమోక్రాటిక్ పార్టీ యేర్పాటు చేయబడిన కొన్ని నెలలలోనే దానిని రద్దుచేయవలసిన పరిస్థితి కలిగినది. అయితే యీ పరిస్థితి యెవరికిని ఆశ్చర్యము కలిగించుటలేదు. ఎందుకనగా యీపక్షము స్థాపితమైన వార్త ప్రకటితము కాగానే యెక్కువరోజులు యీపక్షము అస్తిత్వములో నుండ జాలదని రాజకీయ వర్గాలు భావించినవి. ఈ పక్షములో ఆశయ సమైక్యత లేకపోవుట యిందుకు ముఖ్యమైన కారణము. ఆదర్శాలలోగాని, విధానాలలోగాని యేకాభిప్రాయము లేనివారికలయికగా యీ సోషలిస్టు డెమోక్రాటిక్ పార్టీ స్థాపితమైయుండెను. అందుచేత యీనాడు ఆ పార్టీ రద్దుచేయబడుట సహజమైన పరిణామము. సామ్యవాద విధానాలలో విశ్వాసము లేనివారు స్వతంత్రపార్టీలోనికి వెళ్ళిపోవుట గూడ సహజమైన పరిణామమే.

నేడు కాంగ్రెస్‌లో ప్రవేశించిన యీసభ్యులు కాంగ్రెస్‌కు క్రొత్తవారుకారు. వీరిలో చాలమంది కాంగ్రెస్‌లో పని చేసి, కాంగ్రెస్ వేదికమీద రాజకీయ శిక్షణను పొందియున్నారు. అందుచేత తిరిగి వీరి రాకవలన తాత్కాలికముగా విడిపోయిన సోదరులు మరల కలుసుకొనినారు; ఇది మిక్కిలి సంతోషకరమైన సంగతి. ఈ విధముగా కొంతకాలము కాంగ్రెస్ సంస్థ నుండి దూరముగానుండి యీనాడు సంస్థలో ప్రవేశించిన సోషలిస్టులకు కాంగ్రెస్ ఆదర్శాలతోగాని, విధానాలతోగాని ప్రధానమైన అభిప్రాయ భేదమేమియును లేదని చెప్పవచ్చును. కాంగ్రెస్ ఆదర్శము సోషలిజమైనప్పుడు వీరికి మరొక ప్రత్యేకసంస్థ యొక్క ఆవశ్యకత యేమియును లేదు. అందుచేత సోషలిస్టు ఆశయాలను కలిగినవారందరు కాంగ్రెస్‌లో చేరి దానిని శక్తివంతముగావించవలసియుండును. ప్రస్తుతసభ్యుల ప్రవేశము యిందుకు అనుగుణముగానున్నది. కాంగ్రెసు ప్రజాస్వామ్యయుతమైన రాజకీయ సంస్థ. ఈ విషయములో గూడ సోషలిస్టులకు యెటువంటి అభిప్రాయ భేదములేదు. సహకార విధానాలు అమలుచేయవలెనను సిద్ధాంతముతో గూడ సోషలిస్టులకు భిన్నాభిప్రాయము లేదు. కావునరాజకీయఆర్థికవిధానాల్లో యేకాభిప్రాయము కలిగియున్న సోషలిస్టులు తిరిగి మాతృసంస్థలో ప్రవేశించుట హర్షదాయకమైన సంగతి.

ఈ నాడు మనదేశములో రాజకీయ పక్షాలు స్పష్టమైన ఆర్థిక రాజకీయ విధానాలప్రాతిపదికమీద రూపొందవలసియుండును. అందుచేత ఒకేవిధమైన రాజకీయ, ఆర్థిక అభిప్రాయాలు కలిగినవారు ఒక సంస్థద్వారా దేశశ్రేయస్సుకొరకు కృషి చేయుట మిక్కిలి అవసరము. ఈదృష్టితో రాజకీయ రంగములోని శక్తుల సమీకరణ జరుగవలసి యుండును. అధికార ప్రయోజనాలు ప్రాతిపదికగా కలిగిన రాజకీయ పక్షాలు యెక్కువకాలము నిలువజాలవు; వానివలన సత్‌ఫలితాలు గూడ కలుగజాలవు.

ఐక్‌తో ప్రధానినెహ్రూ సమావేశం

కొత్తఢిల్లీ, డిసెం 10

నేటి ఉదయము సరిగా పదిన్నర గంటలకు ప్రధానినెహ్రూ రాష్ట్రపతి భవనములో ఐసెన్ హోవర్‌ను కలిశారు. పంచ పరిస్థితి పరస్పరము అభిప్రాయాల గ్రహించడానికే ఈ సమావేశము ఉద్దేశింపబడినది.

దక్షిణపు కోర్టులో ప్రెసిడెంట్ ఐసెన్ హోవర్ ప్రధాని నెహ్రూను కలసిన తరువాత దాదాపు వందమంది ఫొటోగ్రాఫర్లను తమ ఫొటో తీసుకొనడానికి అవకాశ మిచ్చారు. ఇద్దరు కలసి డాక్టర్ భవనానికి వెళ్ళారు.

పంచవర్ష ప్రణాళికలకు స్వతంత్రపార్టీ వ్యతిరేకం

పార్టీ జనరల్ కౌన్సిల్ సమావేశంలో తీర్మానం: పార్టీ ఆశయాలపై రాజాజీ వివరణ

హైద్రాబాద్, డిసెం 10

స్వతంత్రపార్టీ వ్యవస్థాపకుడు రాజాజీ నిన్న పార్టీరాష్ట్రకార్యవర్గం, శాసనసభ్యుల సంయుక్త సమావేశంలోప్రసంగిస్తూ చైనాతో యుద్ధం వస్తే మనమంతా వెళ్ళి పోరాడతామన్నారు.

చైనా దురాక్రమణపై పోరాడే సమయములో పాలక కాంగ్రెసుపార్టీతో "స్వాతంత్ర్య" పోరాటం మరచి పోరాదని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెసు అనేక విధాల ప్రజల స్వేచ్ఛను నాశనం చేయాలను కొంటున్నదని అన్నారు. కమ్యూనిజముతో పోరాడుతూ కాంగ్రెసు దేశాన్ని కమ్యూనిస్టులపరం చేస్తున్నది. యిది చాలా శోచనీయం.

స్వతంత్రపార్టీ కాంగ్రెసునుఓడించ గలిగితే దేశం బలపడి కాంగ్రెసు బలహీన పడుతుందన్నారు.

సరిహద్దులో చైనాచేసిన దురాక్రమణ చర్యలవంటి వాటిని పాలకకాంగ్రెసు పార్టీ దేశంలోచేస్తున్నదన్నారు

శ్రీ కె.ఎం.మున్షీ ప్రసంగిస్తూ స్వతంత్రపార్టీ గురుతరమయిన పాత్రను నిర్వహించవలసి ఉందన్నారు. ప్రజాస్వామ్యం, కుటుంబం, ఆస్తుల రక్షణకు మనం సమరంసాగించాలన్నారు.

ఆచార్య ఎన్.జి. రంగా ప్రసంగిస్తూ రైతుశ్రేయస్సుకు కృషిచేయడములో దేశంలోని వివిధ ప్రాంతాల ప్రజలు సన్నిహితమయ్యారన్నారు. రైతుల హక్కుల పరిరక్షణకు ప్రజలుఐక్యంగా ఉండాలి.

శ్రీ ఉద్దంసింగ్ నాగోకి కూడా ప్రసంగించారు.

ఆంధ్రప్రదేశ్ శాసనసభలోని స్వతంత్రపార్టీ నాయకుడు డా॥ మర్రిచెన్నారెడ్డి ప్రసంగిస్తూ కాంగ్రెసుతో ఆదర్శవాదంపై స్వతంత్రపార్టీ సమరాన్ని ప్రారంభించినదన్నారు కాంగ్రెసుకూ స్వతంత్ర పార్టీకి కూడ ఆంధ్రమాత ప్రముఖవుత్తులిద్దరు— శ్రీ సంజీవరెడ్డి రంగా గార్లు — అధిపత్యం వహించడము విచిత్రంగా ఉంది. స్వతంత్రపార్టీయే ప్రజలకు ఆర్థిక స్వాతంత్ర్యాన్ని సాధించి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించ గలదు.

స్వతంత్రపార్టీ బలపడుతున్నది

రాజాజీ నిన్న పార్టీ కేంద్రకౌన్సిల్ సమావేశంలో ప్రసంగిస్తూ స్వతంత్రపార్టీ రోజురోజుకూ బలపడుతున్నదని అన్నారు. ఇంకా చాలామంది పార్టీలో చేరుతున్నారన్నారు. తననుచూడడానికే పార్టీ సమావేశాలకు ఎక్కువమంది వస్తున్నారనే విషయం నిజము కాదన్నారు. మద్రాసులో తానందరికీ తెలిసిఉన్నా అక్కడి సమావేశాలకు కూడ ఎక్కువమంది వస్తున్నారన్నారు

స్వతంత్రపార్టీకి చెందిన ప్రతి శాసనసభ్యుడు, నాయకుడు పంచవర్షప్రణాళికల విధానాన్నే పార్టీ వ్యతిరేకిస్తుందని స్పష్టం చేయాలని స్వతంత్రపార్టీ జనరల్ కౌన్సిల్ నిన్నతీర్మానించింది. ఇంకా పార్టీ నిర్మాణం, శాసనసభ్యుల విధులు, ప్రజల ఇబ్బందులకు సంబంధించిన అనేక అంశాలపై కౌన్సిల్ తీర్మానాలు చేసింది.

నాల్గవ ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ

ఆదిలాబాదు జిల్లా మంచిర్యాలలో జరుపుటకు యేర్పాట్లు

మంచిర్యాల, డిసెం 10

శ్రీ గంపా ఫుల్లయ్య గుప్తత భవనములో ఆదిలాబాదు జిల్లా ఆర్యవైశ్య ప్రతినిధుల సమావేశము శ్రీ జె. లక్ష్మీనారాయణ అధ్యక్షతలో ప్రారంభింపబడినది. ఈ సమావేశమును శ్రీ కె.సి. గుప్తా హైద్రాబాదు ప్రారంభించి ఆర్యవైశ్య సంఘము ఆవశ్యకతను వైశ్యసంఘము ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా, వెనుకబడి నుండరాదని వారుచేసే ప్రతిపని ప్రజల మేలుకై నుపయోగింపబడాలని పాత వ్యాపార పద్ధతులు మారాలని ఉద్బోధించిరి.

తర్వాత డా॥ లక్ష్మీకాంతరావు మధోల్ డాక్టరు నార్లావార్ ఆదిలాబాదు, గుండా విశ్వనాథం ఆసిఫాబాదు, శ్రీ దిగంబర్ రావు బెల్లంపల్లి, బజ్జల కిష్టయ్య లక్సెట్టిపేట, జిల్లా రాజేశ్వరరావు నిర్మల్, గుండా రాములు మంచిర్యాలగార్లు 4 వ ఆర్యవైశ్య మహాసభా ఆదిలాబాదులోని మంచిర్యాలలో జరుపుటకై ఆహ్వానసంఘం యేర్పడి దాని ద్వారా అన్ని కార్యక్రమాలు సక్రమముగా నిర్వహించాలని ఆర్థికంగా తాలూకాలవారు సహకరించాలని సూచించిరి.

మహాసభను 1960 మార్చిలో జరుపుటకు నిర్ణయించిరి,

శ్రీ పి.వి. నరసింహారావు

అసెంబ్లీ హామీల సంఘ అధ్యక్షుడుగా నియామకం

హైద్రాబాద్, డిసెం 10

ఆంధ్రప్రదేశ్ శాసనసభ హామీల సంఘాధ్యక్షుడుగా శ్రీ పి.వి.నరసింహారావు (ఎం.ఎల్.ఏ) నామినేట్ చేయబడినారు.

స్పీకర్ శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు ఈప్రకటన చేస్తూ శ్రీ కె. విజయభాస్కర రెడ్డి ఆ కమిటీ సభ్యుడుగానే ఉంటారన్నారు.

హైకోర్టు రిజిస్ట్రారుగా శ్రీ ఎ.డి.వి. రెడ్డి

హైద్రాబాద్, డిసెం 10

సేల్స్‌టాక్సు అప్పిలేట్ ట్రిబ్యునల్ అధ్యక్షుడుగా ఉన్న జిల్లా సెషన్స్‌జడ్జి శ్రీ ఎ.డి.వి. రెడ్డిని హైకోర్టు రిజిస్ట్రారుగా ప్రధాన న్యాయమూర్తి నియమించారు.

శ్రీ కె.వి.ఎల్. నరసింహం న్యాయమూర్తి అయినందున ఈ ఖాళీ యేర్పడింది. శ్రీ రెడ్డి నిన్ననే రిజిస్ట్రారుగా ఛార్జి తీసుకున్నారు.

గాంధీజీకి ఐసెన్ హోవర్ శ్రద్ధాంజలి

రాజఘాట్‌కు వెళ్ళి సమాధి సందర్శన

న్యూఢిల్లీ, డిసెంబరు 10

రాజఘాట్‌లోని మహాత్మాగాంధి సమాధిని దర్శించి ప్రెసిడెంట్ ఐసెన్ హోవర్ దానిపై పుష్పమాలను ఉంచారు. ఈ సమాధి ద్వారమువద్ద చాలా జనము ఐసెన్ హోవర్‌కు స్వాగతము చెప్పారు.

పెన్సిడెంట్ బృందములోని ఇద్దరు సభ్యులు పెద్దదయిన పూలమాలను తెచ్చి ఐసెన్ హోవర్‌కు అందించగా ఆయన ఆతను సమాధిపై ఉంచి శ్రద్ధాంజలిని ఘటించారు. ఈ పుష్పగుచ్ఛాన్ని ఉంచే ముందు ఐసెన్ హోవర్ తన బూట్లను విడచి చెప్పుల తొడుగుకున్నారు. సమాధి ముందు రెండు నిముషాలు మౌనముగా నిలబడ్డారు. సమాధివద్ద యునైటెడ్ స్టేట్సునుండి తేబడిన ఒక వృక్షపు మొక్కను నాటారు.

రాజఘాట్‌కు ఐసెన్ హోవర్ వెంబడి వెళ్ళిన వారిలో భారత దేశములోని యు.ఎస్. రాయబారి ఎల్స్ వర్తు బంకర్ ఐసెన్ హోవర్ కొడుకు ఆతని భార్య కలరు. భారత ప్రభుత్వపు సుందర్ బాగ్ నర్సరీనుండి పరిన ఐదువందల పూలతో ఈ పుష్పగుచ్ఛం సిద్ధము చేయబడినది.

ఆంధ్రప్రదేశ్‌లో ఆచార్య భన్సాలీ పర్యటన

విజయవాడ, డిసెం 10

గాంధీ మహాత్ముని ముఖ్యశిష్యుల్లో ఒకరగు ఆచార్య భన్సాలీ ఆంధ్రప్రదేశ్ హరిజన సేవక్ సంఘము యొక్క ఆహ్వానాన్ని అంగీకరించి ఈనెల 12 తేదీనుంచి ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ జిల్లాలలో అస్పృశ్యతా నివారణ, హరిజనోద్ధరణ, మద్యపాన నిషేధము, ఖాదీ, గ్రామ పరిశ్రమల ఆవశ్యకతను గురించి ప్రచారము చేయుటకు సేవాగ్రామము నుంచి హైద్రాబాదుకు రాగలరు.

శ్రీ భన్సాలీ మూడు మాసములు ఈ ప్రచారములో ఆంధ్రప్రదేశ్‌లో వుండెదరు.

అలహాబాద్‌లో సోవియట్ గ్రంథ ప్రదర్శన

ఢిల్లీ, డిసెంబర్ 10

అలహాబాదులోని స్థానిక భారత సోవియట్ సాంస్కృతిక సంఘశాఖ వారు ఏర్పాటుచేసిన సోవియట్ గ్రంథ ప్రదర్శన అత్యంత ప్రజాదరణ చూరగొంటున్నది. రాజకీయ, సాంఘిక, ఆర్థిక, శాస్త్రవిజ్ఞాన, నవలా, కవితా, బాలసాహిత్యం ప్రదర్శించబడింది.

ప్రభుత్వాధికారులు, విశ్వవిద్యాలయ ఆచార్యులు, విద్యార్థులు, పురప్రముఖులు, శ్రామిక ప్రజలు యీ ప్రదర్శనాన్ని సందర్శిస్తున్నారు. సోవియట్ దేశంలో అనువదించబడి, ప్రచురించబడిన భారతీయ గ్రంథాలు కూడా యీ ప్రదర్శనంలో వున్నాయి. మహారచయిత మాక్సింగోర్కి జీవితం, కృషి గురించిన ఫొటో ప్రదర్శనం కూడా యిందులో వుంది.

గద్వాలలో బకాయ పన్నుల వసూళ్లు

గద్వాల, డిసెం 10

గద్వాలలో ఒక వైపు ఆదాయపు రెవెన్యూ, పన్నుల బకాయాల వసూళ్ళతోపాటుగా ఒక్కసారిగా రెండు రోజుల నుంచి గద్వాల మున్సిపల్ అధికారులు స్వతంత్రంగా ఇంటి పన్నుల వసూళ్ళు ఆరంభించినారు.

యీ నెల 4, 5 తేదీలలో గద్వాల మున్సిపాలిటీ ఆర్థిక ఉపసంఘం సమావేశ సందర్భములో మున్సిపాలిటీ వ్యవహారాలు పానకాల నరసింహస్వామి నోరుకు వ్రతిగా తయారైకూర్చున్నట్లు బయటపడింది. ఆర్థిక కమిటీ సభ్యుల ఆగ్రహం పరిణామముగా అధికారులు పన్నుల వసూళ్ళకి విజృంభించినారు.

గద్వాల మున్సిపాలిటీ ఆదాయం వ్యయములు అందులోనూ కార్యాలయాల నిర్వహణ, గౌరవ వైర్మన్, సభ్యుల అలవెన్సులు-సిబ్బందిజీతాలు పరిశీలించిన పన్నులకట్టే ప్రజలకు నిలచేది మృత్తికమాత్రమే అనిపిస్తుంది. ఈ సిబ్బంది జీతాలు వగైరాలకు దాదాపు 15,438 రూపాయలవరకు వ్యయమగుచున్నది. దీని రెండంతలు ఆదాయము అంచనా. 1958-59 సంవత్సరము పన్నుల అంచనా 2,6000 రూపాయలు. కాని వసూలు చేసినది 9,000 రూపాయలు. 1959-60కి చేసిన అంచనా 31,000 రూపాయలు. గత నవంబరు వరకు వసూలుచేసినది 2,000 రూపాయలు మాత్రమే అని బయట పడింది.

(మా. వి.)

కాంగ్రెసులో 14 గురు సోషలిస్టుల చేరిక

అసెంబ్లీలో స్పీకరు ప్రకటన

హైద్రాబాద్, డిసెం 10

14గురు సోషలిస్టు సభ్యులు 12గురు సోషలిస్టు డెమోక్రాటిక్ పార్టీవారు, యిద్దరు సోషలిస్టులు- ఒకేసారి కాంగ్రెసులో చేరారని స్పీకర్ శ్రీఅయ్యదేవర కాళేశ్వరరావు నేడు రాష్ట్ర శాసనసభలో ప్రకటించారు.

సోషలిస్టు డెమోక్రాటిక్ పార్టీ రద్దయిందనీ, వారు, అందులో సభ్యులుగాలేని యిద్దరు సోషలిస్టులు కూడ కాంగ్రెసులో చేరాలని నిర్ణయించుకొన్నారనీ ఎస్. డి. పి. నాయకుడు శ్రీ పోల్సాని నర్సింగరావు తనకు తెలియజేసినట్లు స్పీకర్ చెప్పారు. సోషలిస్టుసభ్యులకు కాంగ్రెసు సభ్యులతో బాటు సీట్లు కేటాయించబడుతాయి.

ఆ ప్రకటనను స్పీకర్ చేసినప్పుడు కాంగ్రెసు సభ్యులు హర్షధ్వానాలు చేశారు.

302 మంది సభ్యులున్న శాసనసభలో కాంగ్రెసుబలం మరో 32కు పెరిగింది.

కాంగ్రెసులో చేరినవారిలో పోల్సాని నర్సింగరావు, ముదుండి సత్యనారాయణరాజు, భాట్టం శ్రీరామమూర్తి, దొండా శ్రీరామమూర్తి, గంట్లాన సూర్యనారాయణ, బొత్సాఆదినారాయణ, అల్లు ఎరుకునాయుడు, కె. వి. ఎస్. పద్మనాభరాజు, సి.వి. సోమయాజులు, సన్యాసినాయుడు, రామునాయుడు, బుచ్చన్న (ఎస్.డి.పి.), వి. రత్నసభాపతి, జి. రాములు సోషలిస్టులు ఉన్నారు.

శ్రీ జె.కె. ప్రాణేశాచార్య అస్తమయం

మాజీ శాసన సభ్యుడు, రాష్ట్ర కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి

హైద్రాబాద్, డిసెం 10

హైద్రాబాదు శాసనసభ పూర్వ సభ్యుడు, హైద్రాబాదు రాష్ట్ర కాంగ్రెసు మాజీ ప్రధాన కార్యదర్శి అయిన శ్రీ జె. కె. ప్రాణేశాచార్య తన 47వ ఏట నేటిఉదయం హృద్రోగముతోవలన మరణించారు.

కన్నడ రచయిత అయిన ఆచార్య "సాధన" అనే కన్నడ వారపత్రికను నడిపారు.

హైద్రాబాద్ సంస్థానాన్ని భారత యూనియన్‌లో విలీనం చేయడానికి జరిగిన సమరంలో ఆయన ప్రముఖ పాత్రను నిర్వహించారు.

సరిహద్దు ఆక్రమించ బడగా తటస్థ వైఖరికి అర్థంలేదు

మనవిదేశాంగ విధానాన్ని సమీక్షించాలని స్వతంత్రపార్టీ జనరల్ కౌన్సిల్ తీర్మానం

హైద్రాబాద్, డిసెం 10

స్వతంత్ర పార్టీ జనరల్ కౌన్సిల్ నేడొక తీర్మానంలో భారత దేశ విదేశాంగ విధానాన్ని సమీక్షించాలని పేర్కొన్నది. మన సరిహద్దులపై దురాక్రమణ జరిగి, మన భూభాగం ఆక్రమించు కోబడి నప్పుడు తటస్థవైఖరికి అర్థం లేదని పేర్కొన్నది.

అంతర్జాతీయ పరిస్థితి వాస్తవికాంశాలకు సన్నిహితంగా ఉండేటట్లు మన విధానాన్ని సమీక్షించడము అవసరమని ఆ తీర్మానం పేర్కొన్నది.

ఈఉపఖండపుసంయుక్తరక్షణఏర్పడం అవసరమని పాకిస్తానుచేసిన సూచనను జాగ్రాపరిశీలించాలనీ, పాకిస్తానుతో ముఖ్యమయిన వివాదాల్ని పరిష్కరించుకోవాలని జనరల్ కౌన్సిల్ అభ్యర్థించినది.

కమ్యూనిస్టు దురాక్రమణ విషయమయి దృఢమయిన విధానాన్ని అవలంబించాలని పార్లమెంటు వెలిబుచ్చిన అభిప్రాయాన్ని కౌన్సిల్ హర్షించినది. ప్రభుత్వం అంతర్జాతంగా అనవసర జోక్యాల్ని తగ్గించు కోవడం కూడ యింపుకు అవసరమని పేర్కొన్నది.

పట్టుకొన్న భారత పోలీసులపట్ల చైనీయుల ప్రవర్తన

భారత ప్రభుత్వ ఆక్షేపణ త్రోసివేత

న్యూఢిల్లీ, డిసెం 10

గత అక్టోబర్‌లో జరిగిన లడక్ సంఘటనలో చైనీస్ సైనికులు పట్టుకొన్న భారత సరిహద్దుగస్తీ పోలీసులు కరమ్‌సింగ్ తదితరుల నానాఇబ్బందుల పెట్టినందుకు భారత ప్రభుత్వం తెలిపిన ఆక్షేపణను చైనీస్ ప్రభుత్వం నిరాకరించినదని నేడు లోకసభలో విదేశ వ్యవహారాల ఉపమంత్రిణి శ్రీమతి లక్ష్మీమీనన్ తెలిపినది. ఎస్. సుబ్బారావు తదితరులు వేసిన స్వల్ప వ్యవధి ప్రశ్నకు సమాధానమిస్తూ చైనీస్ ప్రభుత్వం కరమ్‌సింగ్ తదితరులుఅతిఉదారంగా మిత్రులవలెచూడబడినారని తెలిసినదని సూచించారు.

కరమ్‌సింగ్ జమ్ము ఆస్పత్రిలో ఇంకా చికిత్సలోనే ఉన్నారు. ఆరోగ్యం కోలుకొన్న తర్వాత ఢిల్లీకి రాగలడు. అప్పుడుగాని ఆతనినుండి పూర్తి వివరాలను తీసుకొని భారత ప్రభుత్వం ముందు చర్యకు పూనుకోగలదు అని శ్రీమతి మీనన్ వివరించారు.

వాజపాయ్:- ఈ భారత భూదిలనుండి నిర్బంధంగా వాజ్మూలాలు తీసుకొన్నమాట నిజమేనా?

శ్రీమతి మీనన్:- అవును.

మంత్రి రెడ్డినాయుడు ప్రయాణ భత్యం రు. 63 మాత్రమే

హైద్రాబాద్, డిసెం 10

1959 ఏప్రిల్‌లో వివిధ మంత్రులు తీసుకొన్న ప్రయాణ భత్యాన్ని గురించి ఆర్థికమంత్రి శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డి నిన్న శాసనసభలో వెల్లడించారు. ఆ వివరాలివి:

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి రు. 1,761, రెవిన్యూమంత్రి శ్రీ కె.వి. రంగారెడ్డి రు. 312, పబ్లిక్ వర్కుల మంత్రి శ్రీ కె.వి. నర్సింగరావు రు. 798, కార్మిక మంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య రు. 390, వ్యవసాయ మంత్రి శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి రు. 462, విద్యామంత్రి శ్రీ పట్టాభి రామారావు రు. 312, సహకార మంత్రి శ్రీ మెహిదీ నవాజ్ జంగ్ రు. 493, న్యాయశాఖామంత్రి శ్రీ గ్రంథి వెంకటరెడ్డి నాయుడు రు. 63, ఆర్థికమంత్రి శ్రీ నర్సింగానందరెడ్డి రు. 167, హోం మంత్రి శ్రీ సుంకుల నర్సింగరావు రు. 289, లఘు పరిశ్రమలమంత్రి శ్రీ శంగువంతరావు రు. 328.

మధ్యప్రదేశ్ 3వతరగతి ఉద్యోగుల సమ్మె

భోపాల్, డిసెం 10

తమ సంఘం యిచ్చిన ఆదేశాన్ని పురస్కరించుకొని మధ్యప్రదేశ్ ప్రభుత్వ మూడవ తరగతి ఉద్యోగులంతా పనిమాని వేశారు నేడు.

కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ ప్రస్తుత నాయకుడు శ్రీ ఎన్. సంజీవరెడ్డి రాజీనామాను పరిశీలించుటకయి అసెంబ్లీహాల్ లోనికమిటీగదిలో డిసెంబర్ 13వతేది ఉదయం పది గంటలకు పార్టీ సమావేశం జరుగుతుంది.

సంక్షిప్తవార్తలు

నాగార్జున సాగర్ కార్మికుల సమ్మె విరమణ

హైద్రాబాద్, డ

వాణిజ్యవ్యాపారాలు

మెసర్స్ కల్యసూర్యనారాయణ
మర్చంట్ అండ్ కమీషన్ ఏజంట్
ఉస్మాన్‌గంజ్ - హైద్రాబాదు
ఫోన్ నెం. 4412

హైద్రాబాద్, డిసెం 10

(పల్లా ఒక్కంటికి 120 శేర్లు

దొడ్డు బియ్యం	53-0-0 54-0-0
నెంబర్లు కొ॥	56-0-0 59-0-0
సాంబర్లు పా॥	74-0-0 77-0-0
కొత్త సాంబర్లు	60-0-0 62-0-0
నూకలు	30-0-0 40-0-0
వరంగల్ సాం. పా॥	84-0-0 85-0-0
ందులు పెద్దవి కొ॥	50-0-0 52-0-0
కందులు చిన్నవి కొ॥	40-0-0 43-8-0
మినుములు	47-0-0 51-0-0
సెనగలు	39-0-0 46-0-0
బెల్లం	57-0-0 70-0-0
పెసళ్ళు కొ॥	47-0-0 50-0-0
తెల్లజొన్నలు	50-0-0 52-0-0
పచ్చజొన్నలు	38-0-0 39-0-0
మిరపకాయలు	210-0-0 300-0-0
వసుపు	110-0-0 125-0-0
ఉల్లిగడ్డ	18-0-0 25-0-0
చింతపండు కొ॥	150-0-0 210-0-0
నెల్లనువ్వులు	94-0-0 100-0-0
పత్తి	34-0-0 42-0-0
పెద్ద కందిపప్పు	80-0-0 85-0-0
చిన్న కందిపప్పు	70-0-0 75-0-0
సెనగపప్పు	49-0-0 50-0-0
పెసరపప్పు	70-0-0 72-0-0
మినుప పప్పు	70-0-0 71-0-0
ఆముదాలు	
లంకసీమ	56-0-0 57-0-0
ఇలాతికాయ చి॥	55-0-0 57-0-0
యెర్రి నువ్వులు	92-0-0 92-0-0
యెర్ర బొబ్బర్లు	
(12 శేర్లమణుగు	
అల్లం	6-0-0 6-8-0
యెల్లిగడ్డ	9-0-0 11-0-0
పల్కునూనె	
ఆలుగడ్డలు	4-0-0 4-8-0

పోయిన యౌవనము

మరియు ఆరోగ్యమును సంపాదించి మళ్ళీ తమ జీవితానందమును, యోగ్యతను సంపాదించుకొనుటకు నేడే సుప్రసిద్ధ డాక్టరు దౌహోల్ గారితో వెంటనే సంప్రదించండి. డాక్టర్ గారు తమ 40 సంవత్సరాల దివ్యానుభవముతో నిరాశ చెందిన వేలకొలది యువకులకు జీవించ జేడానికి ఇచ్ఛను, ఉత్సాహాన్ని కలుగ జేశారు. ఈ సుఖర్ణవకాశమువల్ల లాభము పొందండి. స్త్రీ పురుషులు గా ఉన్న గుప్త వ్యాధులను డా నమ్మకంగా బాగుచేశారు.

సంప్రదింపులకు సమయాలు:
8 గం॥ నుంచి రాత్రి 8 వరకు

కుల్దీప్ మెడికల్ హాల్,
నాంపల్లిచమన్, పబ్లిక్ గార్డెన్ రోడ్
హైద్రాబాదు.

రు. 1500/- ఉచితము

అమృత్‌సర్‌లో తు॥ బంగారము రు. 2-50.

యీ బంగారము సూదంటురాయిపై గీచి చూచిన అసలైన బంగారు గీట్లు చూపించును. దీనితో అన్ని విధములైన నగలు తయారు చేయవచ్చును. ఎంతో అనుభవముగల నగల వ్యాపారులు సయితము మామూలు బంగారమునకు దీనికి భేదము కనిపెట్ట లేరు. యీ బంగారము ప్రఖ్యాతికి వచ్చుటకు గాను ప్రస్తుతము దీని వెల తులమునకు రు. 2-50 నిర్ణయించబడినది. పోస్టేజి అదనము. 3 తులములకు రు. 7/-, 6 తులములకు రు. 13/-, 15 తులములకు రు. 30/- గలదు. యీ బంగారము మంచిదని అనేకమంది ఉత్తరములు వ్రాసినారు. కావలసి రుజువు పరచే యెడల రు. 1,500 బహుమతి యివ్వబడును. పూర్తి తృప్తినిచ్చును. లేని యెడల పైకము వాపసు. నేడే వ్రాయండి.

PRADHAN KARYALAYA P. B, 75 (D-11) AMRITSAR

విద్యార్థుల విద్యా విహారము

గద్వాల, డిసెం 10

గత నెల 27 వ తేదీ సుప్రజానాము రోజు శ్రీ పరమేశ్వరం (ప్రధానోపాధ్యాయులు ప్ర. కేం. ప్రౌ. పాఠశాల) శ్రీ త్సాహానుసారం ఉపాధ్యాయులు శ్రీ పండరీనాథ్, కృష్ణమూర్తి, చంద్రశేఖర్ గారల యాజమాన్యమున ఆ పాఠశాలకు సంబంధించిన 40 మంది విద్యార్థులు అలంపుర పుణ్యక్షేత్రమునకు విద్యా విహారార్థమై వెళ్ళిరి.

పురమును, పురమునందలి ముఖ్యప్రభుత్వ కార్యాలయములను, ముఖ్య దేవాలయములను- అందలి శిల్పములను, పురావస్తు ప్రదర్శనశాలను, పురాతనాంధ్ర ఉత్సవములను సందర్శించిరి.

ఆదివారకార్యక్రమం

హైద్రాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

12 డిసెంబరు శనివారం

ఉ॥ 6-30 సుప్రభాత్ (ఎ.కె). 6-35 కార్యక్రమ వివరణ 6-40 భక్తిరంజని, 7-00 తె.వా, 7-15 మాడభూషి రామలక్ష్మి రంగనాథం, 7-45 సంగీతశిక్షణ, 8-00 ఆం.వా, 8-15 హిం.వా, 8-30 బాలానందం, 9-00 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం చిన్న మొత్తాల పొదుపు ప్రసంగము, 1-00 వనితావాణి, 1-30 లలిత్ సంగీత్ ఎం. చిత్తరంజన్, 1-50 తె.వా, 2-00 వయొలిన్: నిలయవిద్వాంసుడు, 2-10 ఉ-వా, 2-20 "బొమ్మరిల్లు" చిన్న పిల్లల కార్యక్రమము, 8-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయవార్తలు, 6-15 నగరవాణి 7-00 తె-వా, 7-15 సంస్కృత్ మే కృష్ణకథ: జయదేవ్ కృత్ గీత గోవింద మే ప్రసంగము -హిందీ- డా॥ ఆర్యేంద్ర శర్మ, 7-30 అస్పృశ్యతా నివారణకు పూర్వ మహా పురుషుల పర్యత్నాలు ప్రసంగము, 7-40 ప్రసంగము (ఉర్దూ), 7-50 శ్రోతల ఉత్తరాలకు జవాబులు, 8 00 ఆంగ్ల ప్రసంగము, 8-10 విరామసంగీతము, 8-15 వయొలిన్: నిలయవిద్వాంసుడు, 8-30 రేడియో వార్తా వాహిని, 8-40 విరామ సంగీతము, 8-45 జాతీయ ప్రసంగ కార్యక్రమము- శ్రీ జయప్రకాశ్ నారాయణ్ గారి "బిల్డింగ్ అప్ ధ్రమ్ ది విలేజ్" అను ప్రసంగమునకు తెలుగు అనువాదం, 9-00 ఆం.వా, 9-15 ఉ.వా, 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము, 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైద్రాబాదు-బి

42.02మీ (7140 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె 9-00 ప్రసార సమాప్తి.

30.86 మీ (9720 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె, 2-10 వయొలిన్: నిలయవిద్వాంసుడు 3-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.14 మీ (4988 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె.వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 హైదరాబాద్ ఎ వలె, 7-40 లలిత్ సంగీత్, 7-50 హైదరాబాద్ ఎ వలె, 9-15 "మాటకి మాట" రూపకము రచన: యస్. రాఘవరావు, 9-30 హైదరాబాద్ ఎ వలె, 11-00 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ

357.1మీ (840 కిలోసై)

ఉ॥ 6-30కు సుప్రోదయం, 6-35వాద్య సంగీతం, 6-40భక్తిరంజని: వెంకటేశ్వర సుప్రభాతం, 7-00తె.వా, 7-15మాడభూషి రామలక్ష్మి రంగనాథం, 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం.వా, 8-15 హిం.వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము (హైద్రాబాద్ నుండి రిలే), 1-00 వనితావాణి, 1-30 గాన సుధ (రి), 1-50 తె.వా, 2-00 చిన్న పిల్లలకు, 2-20 బొమ్మరిల్లు, 3-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె.వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 అస్పృశ్యతా నివారణకు, 7 40 ఫిల్మ్ సంగీతం (రి), 8-00 మాడభూషి రామలక్ష్మి రంగనాథం, 8-30 ఢిల్లీ నుండి రిలే, 8.40 ఆర్. బాల సరస్వతి, 9-00 ఆం.వా, 9-15 హైద్రాబాద్ నుండి రిలే, 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము, (ఢిల్లీ నుండి రిలే), 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

చిన్న పరిశ్రమల రిజిస్ట్రేషన్

హైద్రాబాద్, డిసెం 10

రిజిస్ట్రేషన్‌లో చిన్న పారిశ్రామికులు సాంకేతిక విక్రయ, ఆర్థిక ఆదిప్రభుత్వ సహాయాన్ని ఉత్తమంగా వినియోగించుకోవచ్చు; తమ తమ పరిశ్రమలను శాస్త్రీయ పద్ధతిలో అభివృద్ధి పరచుకోవచ్చు.

ఆర్థిక, సాంకేతిక, ముడిసరుకు సేకరణ తదితర సహాయానికయి పారుపరిశ్రమలు, వాణిజ్యశాఖ డైరెక్టరు, ఆంధ్రప్రదేశ్, హైద్రాబాదు- దక్కన్ లేక అందుకు సంబంధించిన జిల్లాలోని పరిశ్రమలు, వాణిజ్య సహాయ డైరెక్టరుతో సంప్రదించ వచ్చు.

సాంకేతిక సహాయానికి చిన్న పరిశ్రమల సర్వీసు ఇన్‌స్టిట్యూటు, హైద్రాబాదు-దక్కన్‌తో సంప్రతించవచ్చు

విక్రయం, యంత్రాల అద్దెకొనుగోలు విషయములో సహాయానికి జాతీయ చిన్నపరిశ్రమలకార్పొరేషన్, మద్రాసు- ప్రైవేటు లిమిటెడ్, మద్రాసుతో సంప్రతించవచ్చు.

రిజిస్ట్రేషను ఫారాలను ఆంధ్రప్రదేశ్ పరిశ్రమలు, వాణిజ్యశాఖ డైరెక్టరు కార్యాలయం, హైద్రాబాదు-దక్కన్ లేక అందుకు సంబంధించిన జిల్లాలోనిపరిశ్రమలు, వాణిజ్యసహాయ డైరెక్టరునుంచి తెప్పించుకోవచ్చును.

ఆంధ్ర ప్రదేశ్ ప్రాంతీయ సంఘం

ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ సంఘం 1959 డిసెంబర్ 5న శ్రీ కె. అచ్చుత రెడ్డి అధ్యక్షతన సమావేశమై, స్థానిక పరిపాలన, ప్రజారోగ్య ఉపసంఘంచే 1959 హైద్రాబాదు జిల్లా మునిసిపాలిటీలు -ఆంధ్రప్రదేశ్ సవరణ బిల్లుపై సమర్పించిన నివేదికను అధికార సవరణతో సహా ఏకగ్రీవముగా ఆమోదించింది. అభివృద్ధిపై యీ ఉపసంఘం దిగువ నివేదికలు రెండు ఆమోదించబడినవి:-1అయిదవ నివేదికకు సప్లిమెంటరీ- జా. వి. సే; కమ్యూనిటీప్రాజెక్టు బ్లాకులు 2. 23 వ.నివేదిక-పైనాన్సుకు రెండవ సప్లిమెంటరీ.

ఈసంఘముసమావేశము కాలనిర్ణయములేకుండా వాయిదా వేయబడినది.

కార్మిక వార్తలు

రాష్ట్రంలో 1959 అక్టోబరునెలలో 13 ఫ్యాక్టరీలను కొత్తగా నెలకొల్పారు. 85 మంది కార్మికులకు పనిలభించింది

సెప్టెంబరు నెలలో 6 సమ్మెలు జరిగినవి. వాటిలో 7,676 మంది కార్మికులు పాల్గొన్నారు. ఫలితంగా 22,134 పనిరోజుల కాలము వృథా అయింది. 1959 ఆగస్టునెలలో జరిగిన అయిదు సమ్మెలలో 5,548 మంది కార్మికులు పాల్గొనడము అందువల్ల 24,737 పని రోజులు వృథా కావడము జరిగింది.

సెప్టెంబరు నెలలో జవుళిమిల్లులలో నూటికి 8.46 వంతుల మందీ, ఇంజనీరింగ్ పరిశ్రమలో 15.25 వంతుల మందీ, సిగరెటు పరిశ్రమలో 13.64 వంతులమందీ, సిమెంటు పరిశ్రమలో 12.16 వంతులమందీ, కాగితము పరిశ్రమలో 14.25 వంతులమంది కార్మికులు పనిలోకి రాకుండా వున్నారు.

ఈ నెలలో 260ప్రమాదాలు సంభవించినవి. వీటిలో 30 తీవ్రమైనవి. 230 స్వల్పమయినవి.

12 వివాదాల విషయములో 1947 పారిశ్రామిక వివాదాలచట్టం12-3-వ సెక్షనుక్రింద పరిష్కారం కుదుర్చుకున్న పత్రాలూ, నివేదికలుఅందినవి.

సమ్మెలు, లాకౌట్ల మూలముగా చింతవలన జనపనారమిల్లులు,సిర్పూర్ పేపర్ మిల్స్ లిమిటెడ్‌లలో కొద్దిగా పారిశ్రామిక అలజడి ఏర్పడటము తప్పితే యీనెల మొత్తంలో కార్మిక పరిస్థితి ప్రశాంతంగానే ఉంది. చేతనాలు హెచ్చింపు, బోనసులను కార్మికులు కోరారు.

విజయవాడలోని సంక్షేమ కేంద్రంలో హెల్తు విజిటరు ప్రసూతి అనంతరము కేసులను ప్రసూతి పూర్వ కేసులను కొద్దిగా జబ్బు చేసిన రోగులను పరీక్షించారు. నిజామాబాదులో తప్ప అన్ని సంక్షేమ కేంద్రాలలోనుకార్మికుల పిల్లలకు పాలుపోశారు.

నగర వార్తలు

రాజుంబీ జన్మదినోత్సవం

స్వతంత్రపార్టీ వ్యవస్థాపకుడు శ్రీ చక్రవర్తి రాజగోపాలాచారి 81వ జన్మదినోత్సవం సందర్భంగా మొన్న "నారాయణ విలాస్"లో సమావేశం జరిగింది. ఆచార్య ఎన్. జి. రంగా, హెచ్. పి. మోడి, ప్రో॥ రత్నస్వామి, సర్దార్ ఉద్దంసింగ్, శ్రీ ఓబులరెడ్డి ప్రభృతులు రాజాజీ గుణగణాల్ని ప్రస్తుతిస్తూ ప్రసంగించారు. హాకీనారాయణదాస్ విందుచేశారు. పరాంకుశదాస్ వందన సమర్పణం గావించారు.

చెరకు ఉత్పత్తిదార్ల నిర్ణయం

బోధన్ చక్కెర ఫ్యాక్టరీ మేనేజిమెంటు గత మూడేండ్ల బోనస్ యివ్వకపోవడం, యితర డిమాండ్లను పరిష్కారం చేయనందుకు నిరసనగా పర్యత్తుచర్య జరపాలని హైద్రాబాద్ చెరకు ఉత్పత్తిదార్ల సంఘ కార్యవర్గం నిన్న డా॥ ఎం. చెన్నారెడ్డి అధ్యక్షతలో సమావేశమై నిర్ణయించినది. డిసెంబర్ 13న సంఘ సర్వసభ్య సమావేశం జరుగుతుంది.

లోక్ సహాయకుల సమావేశం

డిసెంబర్ 5వ తేదీన గాంధీ భవనంలో జరిగిన హైద్రాబాద్ లోకసహాయకుల సమావేశంలో హైద్రాబాద్ ప్రాథమిక సర్వోదయమండలి ఏర్పడింది. దీనికి శ్రీ జి. వి. సుబ్బారావు కన్వీనర్, పాత్ర, మద్యనిషేధం,సర్వోదయవిచార్, ప్రచార, ఖాదీ గ్రామ పరిశ్రమలు, సంపత్తి దానాలకు ఉపసంఘాలు ఏర్పాటు చేయబడినవి. శ్రీ సి. వి. చారి సమావేశానికి అధ్యక్షత వహించారు. శ్రీమతి జి. లలితాదేవి వందన సమర్పణం గావించారు.

హైద్రాబాద్ గౌడహాస్టల్

గౌడహాస్టల్‌కు కార్యదర్శిగా యుండిన శ్రీ ప్రతాప లింగముకు తదితర కార్యభారము లధికమవుటవలన హాస్టల్ కార్యనిర్వాహకవర్గము, మరి అధ్యక్షులగు శ్రీ వి. గురువయ్య గౌడ హాస్టల్ కార్యనిర్వాహకునిగా, శ్రీ పి. యాదయ్య వసతిగృహ ఉపాధ్యక్షులును నియమించిరి. అధ్యక్షులవారు సత్తయ్య అను బీద విద్యార్థికి నెలకు రు 55 హాస్టల్‌లో ఉపకారి వేతనము స్వంతంగా భరించుటకు అంగీకరించిరి.

తక్కువ రాబడి వర్గాల గృహనిర్మాణ పథకం

హైద్రాబాదు, డిసెం 10

తక్కువ రాబడి వర్గాల గృహనిర్మాణ పథకం 1956 క్రింద నిర్మించిన గృహాల అద్దెకొనుగోలు పద్ధతి కేటాయింపు సందర్భంలో మహబూబాబాదు పట్టణ మునిసిపాలిటీకి దిగువ విధంగా కేటాయింపు సలహా సంఘం ఏర్పడాలని ప్రభుత్వం ఆదేశించింది. 1. సందర్భాన్నిబట్టి మహబూబాబాదు డిప్యూటీ కలక్టరు లేక తహశీల్‌దారు అధ్యక్షుడు. 2. మహబూబాబాదు టౌన్ కమిటీ అధ్యక్షుడు. 3. మహబూబాబాదు టౌన్ మునిసిపాలిటీ సభ్యుడు శ్రీ జి. వీరయ్య. 4. మహబూబాబాదు టౌన్ మునిసిపాలిటీ సభ్యుడు శ్రీ టి. పుల్లారెడ్డి సభ్యులు.

1960 మార్చి ఎస్. ఎస్. ఎల్. సి. ప్రభుత్వ పరీక్ష

1960 మార్చిలో ఎస్. ఎస్. ఎల్. సి. ప్రభుత్వ పరీక్షకు హాజరుకాగోరు ప్రయివేటు అభ్యర్థులు-ఉపాధ్యాయ ప్రయివేటు అభ్యర్థులతోసహా- దరఖాస్తు ఫారాలను పంపేగడువు, యీ సంవత్సరం ప్రత్యేక సందర్భరూపంగా 1959 డిసెంబరు 31 వరకు- ఆ తేదీ కలుపుకుని- పొడిగింపబడింది. అట్టి ప్రయివేటు అభ్యర్థులు నిర్ణీతరుసుమును రు.2 అపరాధ రుసుముతోసహా ఆంధ్రప్రదేశ్‌లోని ఏ ప్రభుత్వ ట్రెజరీలో నైనాకట్టి అవసరమైన కాగితాలతో సహా తమ దరఖాస్తులను జాయింట్ సెక్రటరీ, సెకండరీ ఎడ్యుకేషన్ బోర్డు, ఆంధ్రప్రదేశ్ హైద్రాబాదు-దక్కన్, చిరునామాకు 31-12-59 నకాని అంతకుముందుకాని చేరేట్టు పంపాలి. మొదటిసారి దరఖాస్తు పెడుతున్న ఉపాధ్యాయ అభ్యర్థులు తమ దరఖాస్తులను ఆయా జిల్లావిద్యాధికారుల ద్వారా పంపాలి.

కుటుంబ నియంత్రణ దినోత్సవం

దేశవ్యాప్తంగా 1959 డిసెంబరు 18వ తేదీన కుటుంబనియంత్రణ దినోత్సవం జరపడానికి నిశ్చయించబడింది. ఆ రోజున కుటుంబ నియంత్రణ పథకాలనూ, సంస్థలను సందర్శించడానికి అందరికీ అనుమతి ఇవ్వబడుతుంది.

కుటుంబ నియంత్రణపై గోష్ఠులు, ప్రదర్శనలు ఏర్పాటు చేయబడుతాయి. దేశం మొత్తంలో సినిమాలలో యీ విషయంపై చలన చిత్రాలు చూపబడతాయి.

జాతీయ పోడుపు రాష్ట్ర సలహా సంఘ సమావేశం

డిసెంబర్ 12వ తేదీ మధ్యాహ్నము 3 గంటలకు సెక్రటేరియట్ లోని కమిటీ హాలులో జరుగుతుంది.

రాష్ట్రవార్తలు

విజయవాడ

6-12-59 రాత్రి 8 గంటలకు స్వర్గీయ డా॥ అంబేద్కర్ తృతీయ వర్ధంతి పెద్దోనిసేటలో (విజయవాడ) జరుపబడెను. శ్రీ డి. అంజయ్య అంబేద్కర్ పటమునకు పూలదండవేసిరి. శ్రీ అత్తోట రత్నము భాగవతార్ శ్రీ అంబేద్కర్ భారత పతిత జాతులకు జేసిన సేవను వివరముగా హరికథ రూపముగజెప్పి వారి ఆదర్శములను అనుసరించిన భారత పతిత జాతులు తమకుగల సాంఘిక అసమానతను తొలగించుకొనగలరని ఉద్బోధించిరి. గ్రంథాలయ కార్యదర్శి శ్రీ డి. బాలస్వామి వందన సమర్పణతో సభ ముగిసెను.

కరీంనగరం

డిసెంబర్ 6న సాంఘిక విద్యోద్యమంజిల్లా గ్రంథాలయ ఆవరణలో నిర్వహించబడింది. డి. ఇ. ఓ. శ్రీమతి డబ్ల్యూ. థోమస్ అధ్యక్షత వహించారు. హెడ్ మాస్టర్ శ్రీ జి. సి. నర్సయ్య తదితరులు వయోజనవిద్యను ప్రచారంచేసే పద్ధతుల్ని గురించి ప్రసంగించారు.

డిసెంబర్ 5 నుండి కలక్టరేట్‌లో చేతివృత్తుల వారోత్సవం జరపబడింది. జిల్లా పరిషత్తు ఉపాధ్యక్షుడు శ్రీలక్ష్మీనరసింహారావు వారోత్సవాన్ని ప్రారంభించారు.

హుజూరాబాద్

హుజూరాబాద్ తాలూకా కేశవపటన్ ప్రాజెక్టు పనిని ప్రారంభించడానికి రు. 10 లక్షల ఖర్చు మంజూరయింది. సాంకేతిక శిబ్బందికి భవనాలు మున్నగు కొన్ని ఖర్చుల్ని పబ్లిక్ వర్క్సుశాఖ తగ్గించినది. అందువలన వ్యవసాయ భూమికి నిర్ణయించబడిన రేట్లను ప్రభుత్వం పునఃపరిశీలించవచ్చు.

నిజామాబాదు

గంజి సమీపంలోని హమాల్ వాడిలో డిసెంబర్ 7వ తేదీ రాత్రి అగ్నిప్రమాదంజరిగింది. అగ్నినిర్వాపక దళంవారువచ్చి ప్రమాదం వ్యాపించకుండా నిరోధించారు.

వరంగల్

ప్రపంచ ఆరోగ్యసంస్థ నుట్రిషన్ ప్రాంతీయ సలహాదారుడు డా॥ రత్కో డిసెంబర్ 4న వరంగల్ సందర్శించారు. వరంగల్ లోనిప్రజారోగ్యశాఖ ప్రాంతీయ అసిస్టెంట్ డైరెక్టర్ డా॥ ఎ. ఎం. గయాసుద్దీన్, డా॥ బుజిన్ ఆయనకు స్వాగతమిచ్చి నుట్రిషన్ క్లినిక్, తదితర ప్రదేశాల్ని చూపారు.

మహబూబ్‌నగరం

మహబూబ్‌నగరం జిల్లా కలక్టర్ శ్రీ బి. వెంకటరత్నం చేతివృత్తుల ప్రదర్శనానికి ప్రారంభోత్సవం చేశారు. లఘు పరిశ్రమల్ని అభివృద్ధి పర్చడం అత్యవసరమని తన ప్రసంగంలో ఆయనన్నారు. జిల్లా కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ కె. సిద్దలింగప్ప ప్రభృతులుకూడ ప్రసంగించారు.

రెవిన్యూబోర్డు ఐదవ సభ్యుడు శ్రీ ఎం. టి. రాజు భూమిశిస్తు, తకావీల్ సేకరణ సందర్భంగా రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్లు, తాసీల్దార్ల సమావేశంలో ప్రసంగించారు.

గద్వాల డివిజన్‌లో సేకరణ సరిగా జరగడంలేదని ఆయనన్నారు. వారానికి రు. 25,000 చొప్పున అయినా సేకరించాలన్నారు. కోడంగల్, మక్తల్, వనపర్తి తాసీల్దార్లను ఆయన ప్రశంసించారు.

శ్రీ రాజు జిల్లా కలక్టర్ కార్యాలయాన్నికూడ సందర్శించారు. శ్రీ రాజు సూచనలకు ఆయనను కలక్టర్ శ్రీ వెంకటరత్నం అభినందించారు.

కలక్టర్ జిల్లా పరిషత్తు కార్యదర్శి శ్రీ పి. రాజగోపాలరావుతో కలసి కొల్లాపూర్ పంచాయతీ సమితి బ్లాకులోని పీపంగండ్లను సందర్శించారు.

ఉర్దూలోకూడ పుస్తకాల ప్రచురణ

తెలుగు చరిత్ర, శాస్త్ర అకాడమీని విస్తరింప నిర్ణయం

హైద్రాబాద్, డిసెం 10

తెలుగు శాస్త్రం, చరిత్ర అకాడమీ పాలకవర్గం డిసెంబర్ 6వ తేదీన శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు అధ్యక్షతలో సమావేశమై తెలుగులోనేగాక ఉర్దూలోకూడ చరిత్రం, శాస్త్రంలో పుస్తకాల్ని ప్రచురించడానికి దానిని తెలుగు, ఉర్దూ అకాడమీగా విస్తరింప జేయాలని నిర్ణయించినది.

అందు కనుగుణంగా అకాడమీనియమావళిని సవరించడానికి సర్వసభ్య సమావేశం డిసెంబర్ 20న జరుగుతుందనీ అకాడమీ ప్రధాన కార్యదర్శి డా॥ పుట్టపర్తి శ్రీనివాసాచారి ప్రకటించారు.

భారత విద్యార్థి జాతీయ సంఘ కార్యవర్గము, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల ఎన్నికలు డిసెంబర్ 17వ తేదీ సాయంత్రము 4-30 గంటలకు ఉస్మానియావిశ్వవిద్యాలయరిజిస్ట్రార్ కార్యాలయంలో జరుగుతాయి.

ఫోన్ నెం. 34148.

ది హైదరాబాద్ సెంట్రల్ కో ఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్

గన్‌ఫౌండ్రి, హైదరాబాద్.

సహకారము మీద సాహిత్యము

ఉత్తమ బహుమతు లివ్వబడును

"సహకారోద్యమము" మీద సులభమైనదియు ఉపయోగకరమైన సాహిత్యము తయారుచేయుటకుగాను ది హైదరాబాద్ సెంట్రల్ కో ఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్ వారు ఈ క్రింద తెలుపబడిన వాటిలో ఏ ఒక్కదానిమీదనైనను.

(1) వ్యవసాయసహకారము (2) క్రెడిట్ మార్కెటింగ్ (3) ప్రాసెసింగ్ అండ్ కో ఆపరేటివ్ ఫార్మింగ్.

సహకారోద్యమము యొక్క రూపములు, వాటియొక్క వివిధ పద్ధతులమీదను మరియు సేవాసహకారసంఘముల మీదను లిఖితపూర్వకముగా వ్రాసిపంపినవారికి ఉత్తమబహుమతులివ్వబడును. ఇదేప్రకారముగా గృహసహకార సంఘములు పారిశ్రామిక సహకారసంఘములు, అర్బన్ క్రెడిట్, కన్‌స్యూమర్స్ స్టోర్సైటీస్, కార్మికసంఘములు మరియు తదితర సంఘములమీద కూడ వ్రాసి పంపవచ్చును. ఈమాన్యుస్క్రిప్టులు అసలైనవియు మరియు 120 పేజీలకు మించకుండాఉండవలెను. (డబుల్ స్పేస్‌తో ఒకవైపునే టైపుచేయవలెను) ఈ మాన్యుస్క్రిప్టులు సహకారోద్యమము యొక్క ఏ ఒక్కరూపసంగ్రహమైయుండి ప్రతిపాదిత విషయములోను ప్రత్యేకించినదై యుండవలెను. ఒకదానికంటె ఎక్కువ సబ్జక్టులలో పంపిన వ్రాతప్రతులు పరిగణింపబడవు. సదరు వ్రాతప్రతుల యొక్క మూడు కాపీలు ఈ క్రింద సంతకముచేసినవారికి 1960 సం॥ జనవరి 25 వ తేదీన గాని లేక అంతకుముందుగాని అందునట్లు పంపవలెను. ఈ వ్రాతప్రతులు తెలుగు, ఉర్దు లేక ఇంగ్లీషు భాషలలో గాని లేక మూడు భాషలలో గాని ఉండవలెను. ఇలా అందచేయబడిన వ్రాతప్రతులు యూనియన్ యొక్క సొత్తుగా పరిగణింపబడును; మరియు ఇట్టి ప్రతిని యూనియన్ ఉపయుక్తమని తలంచిన విధముగా ఉపయోగించుకొనవచ్చును. ప్రచురణయొక్క గ్రంథకర్తృత్వమును మామూలుగా అంగీకరింపబడును. యూనియన్ మేనేజింగ్ కమిటీ వారిచే నియమింపబడిన కమిటీచే ఎన్నుకొనబడిన ప్రతులకు ఉత్తమ బహుమతు లివ్వబడును. ఈ కమిటీవారిదే తుదినిర్ణయము.

మాధవరావు అన్వారి
ప్రెసిడెంట్

హైదరాబాద్- (ఆ. ప్ర.) 9-12-1959. | హైదరాబాద్ సెంట్రల్, సహకారసంఘము లిమిటెడ్.

పాఠకులకు

మా పత్రికలో వెలువడు ప్రకటనల నిజానిజములకు మేమే బాధ్యులమైనట్లు భావించి కొందరు వ్యక్తులు నిరాధారోపణ ఉత్తరములను మాకు వ్రాయుచున్నారు; ఇది సరియైన పద్ధతికాదు. ప్రకటనలను ప్రకటనదారులపేరుతోసహా ప్రకటించుచున్నాము. వాటి విషయమై ప్రకటనదారులకు వ్రాయవలయును కాని మాకు వ్రాసిన లాభములేదని గ్రహించ కోరుచున్నాము.

మేనేజరు
గోలకొండ పత్రిక.

15 వ వారము
ఫిల్మాలయా వారి
దిల్ దేకె దేఖో
ప్యాలెస్ - హైద్రాబాదు.
ఆటలు; 3-15, 6-30 మరియు 9-45 గం॥
(Trupix) చిత్రకళా పిక్చర్స్ విడుదల.

13 వ సంయుక్త వారం
ఈగల్ ఫిల్మ్స్
ఉజాలా
తా॥ మాలాసిన్హా, షమ్మీకపూర్, రాజ్‌కుమార్.
సంగీతం: శంకర్ జైకిషన్.
రాయల్- హైద్రాబాదు.
ఆటల సమయాలు: 3-30, 6-30, 9-30 గం॥
లక్ష్మి- వరంగల్.
(Trupix) మహేశ్వరి పిక్చర్స్ విడుదల.

అమ్మకమునకు

శ్రీ భవాని భట్టాచార్యచే ఇంగ్లీషులో వ్రాయబడిన "సోమెనీ హంగర్సు" అను నవలననుసరించి తెలుగులో వ్రాయబడిన 'ఆకలి' యను నవల కొలదిప్రతులు మాత్రమే యున్నవి. మంచి డిస్కౌంటు యివ్వబడును.

మేనేజరు
గోలకొండ పత్రిక.

కప్పరాజు

అనగా అనగా.... ఒక రాజు. ఆ రాజుకు ఒక కూతురు. ఆమె ఒకవాడు ఆడవిలో బంగారు బంతితో ఆడుతూ ఉండగా ఆ బంతి బావిలో పడిపోయింది. రాజుకూతురు ఏడ్వడం మొదలుపెట్టింది. బావిలోనుంచి ఒక కప్ప నీళ్ళపైకి వచ్చి "రాజకుమారీ! నన్ను నీతో ఉండనిస్తే నీ బంతిని తీసి పెడతా" అంది. రాజుకూతురు "సరే" అన్నది. బావిలోనుంచి కప్ప బయటికి రాలేదు గదా అని ఆమె అనుకుంది. కాని, కప్ప బావి బయటికివచ్చి బంతిని రాజుకూతురి కాళ్లదగ్గర పెట్టింది.

మరునాడు రాజుకూతురు అన్నం తినపోయే సమయానికి కప్ప వచ్చి ఆమె చేసిన వాగ్దానం గురించి జ్ఞాపకం చేసింది. రాజుకూతురికి కప్పను అవతలం పారేద్దామా అనిపించింది. కాని "నీపు దాగ్దానం చేసిడంటే, నీ మాట నిలబెట్టుకొనవలసిందే" అని రాజు అన్నాడు.

ఇక రాజుకూతురికి తప్పించుకొనలేదు. ఆమెతో కప్పహాయ అన్నంతిని అంతఃపురంలో నిలిచిపోయింది. మరునాడు ఉదయం కప్ప మాయమైపోయి ఒక చక్కని రాజకుమారుడిగా తన ఎదుట నిలబడడం చూచి రాజుకూతురు ఆశ్చర్యపడింది. కప్ప అసలు రాజకుమారుడే. ఒక దేవత దుష్టశాపం వల్ల కప్పగా మారాడు.

"కప్పగా ఉన్నప్పుడు నీ బంగారు బంతిని తెచ్చిఇచ్చాను. ఇప్పుడు రాజకుమారుడ్నిగా మారినతరువాత నీకు అన్నిటికంటె అందమైన బహుమతిని ఇస్తాను" అని అతడు బంగారుబ్యాప్యారిస్ మిఠాయిలు ఆమెకు బహూకరించాడు.

నీతి: మీకు

7 వ సంయుక్త వారం!

శ్రీ సారథి

స్టూడియోస్ వారి

భాగ్య దేవత

సారథిస్టుడియో హైద్రాబాద్‌లో తయారుచేయబడినది)

దర్శకుడు:- తాపీచాణక్య.
సంగీతం: వేణు.

తా॥ సావిత్రి, రాజసులోచన, సూర్యకాంతం, జగ్గయ్య. రేలంగి, బాలయ్య.

ప్యారడైజ్
(ఏర్ కండిషన్డు) నికింద్రాబాద్.
ఆటల సమయాలు:
2-30, 6-00, 9-30.
శ్రీనివాస పిక్చర్ ప్యాలెస్
వరంగల్.
నవయుగ విడుదల.

(Trupix)

7 వ వారము

నగీనా ఫిల్మ్సు వారి

సట్టా బజార్

తా॥ మీనాకుమారి, బాల్ రాజ్‌సహాని, జానీవాకర్.

దర్శకత్వం: రవీంద్రదేవ్.

సంగీతము: కళ్యాణ్‌జీ ఆనంద్‌జీ.

లిబర్టీ- హైద్రాబాద్.
ఆటలు: 3-30, 6-30 మరియు 9-30.
శ్రీ జాలాజీ పిక్చర్స్ విడుదల.

(Nima)

4 వ మహత్తర వారము

ఈసంవత్సరము వెలువడిన మేటిసామాజిక కళాఖండము.
"ముందడుగు" మీకువినయపూర్వకముగా సమర్పించి
మీ మన్ననలు పొందిన నిర్మాతలు.

ఎమ్. ఎ. వి. పిక్చర్స్ వారి:

* ఆలుమగలు *

(తెలుగు)

తా॥ జగ్గయ్య, జానకి, గిరిజ, రమణారెడ్డి.

స్వాతంత్ర్య పోరాటములో ఆంగ్లేయులకు సింహస్వప్నమైన ఆంధ్రయోధుడు కీ॥ శే॥ అల్లూరి సీతారామరాజుగాథ.

ఒక ప్రత్యేక ఆకర్షణ.

దర్శకత్వం: కృష్ణారావు. సంగీతం: కె. వి. మహాదేవన్. మాటలు, పాటలు: ఆత్రేయ.

కమల్ హైద్రాబాద్ | చిత్రా సికింద్రాబాద్ | రామా వరంగల్

ఆటలు: 2-30, 6-0 మరియు 9-30 గం॥

(Trupix) —ప్రభాత్ పిక్చర్స్ విడుదల.

గోలకొండ పత్రిక చందారేట్లు

సంవత్సరమునకు	రు. 27/-
అర్ధ సంవత్సరమునకు	రు. 14/-
మూడు నెలలకు	రు. 7/-
ఒక పత్రిక వెల	7 నయాపైసలు.

మూడు నెలలకు తక్కువకాలము చందా తీసుకోనబడదు.

మేనేజరు
గోలకొండ పత్రిక.

Edited Printed and Published by N. Narotham Reddy M. A for the Golkonda Publications Ltd at the Golkonda Patrika printing Press Hyderabad (A. P.)

జాతీయ విద్యార్థి సైనికదళ వార్షికోత్సవం

విజయవాడ, డిసెం 10

పదకొండవ జాతీయ విద్యార్థి సైనిక దళ వార్షికోత్సవం మొన్న స్థానిక సి. వి. ఆర్. జి. ఎమ్. పురపాలక సంఘోన్నత పాఠశాల ఆవరణలో జరిగింది. వివిధ కళాశాలలకు, ఉన్నత పాఠశాలలకు చెందిన బాల బాలికలు ఆరువందల మంది దాకా ఈ ఉత్సవంలో పాల్గొన్నారు. ఇందులో జూనియర్ విభాగానికి చెందిన బాలికలు 185 మంది వున్నారు. విమాన, నౌకా పదాతి దళాలకు చెందిన వీరంతా తమతమ శాఖల దుస్తులు ధరించి కన్నులపండువుగా విన్యాసాలు జరిపారు. విమాన, నౌకా శాఖలకు చెందిన విమాన, గ్లైడర్ల, నౌకల నమూనా ప్రదర్శన ఈ సందర్భంలో విద్యార్థులు ఏర్పాటు చేశారు.

ఈ ఉత్సవానికి శాసన మండలి ఉపాధ్యక్షులు శ్రీ గోకరాజు సుబ్బరాజు అధ్యక్షత వహించారు. ఆయన విద్యార్థులు ఇంకా విరివిగా ఈ సైనిక దళాలలో చేరాలని కోరారు.

బాలబాలికలకు జరిగిన ఆటల పోటీలలో గెల్చినవారికి స్థానిక ఎన్. సి. సి. అధికారి సతీమణి శ్రీమతి రామన్ బహుమతులు పంచారు. ఆఫీసర్లు శ్రీయుతులు వి. సూర్యప్రకాశరావు, వి. భాస్కరరావు ఈ విన్యాసాలకు ఆధ్వర్యం వహించారు. బాలికల విభాగానికి శ్రీమతులు పి. డి. నవమణి, వి. హెచ్. హెలెన్, రాధా రుక్మిణి అధ్వర్యం వహించారు.

శ్రీ వి. భీమారావు వ్యాయామ క్రీడలు నిర్వహించారు.

శ్రీ రామన్ అభినందనల తర్వాత బాల బాలికలు వినోద ప్రదర్శనలు జరిపారు.

హనుమంతరాయ గ్రంథాలయం

గాంధీ నగరంలోని వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయం స్థాపించి 25 సంవత్సరాలు పూర్తి కావస్తున్నది. రేపు మార్చిలో రజతోత్సవం చేయుటకు శ్రీయుతులు మల్లెల శ్రీరామమూర్తి ప్రభృతులతో కూడిన సంఘం వారు కృషిచేస్తున్నారు.

(స్వ.వి)

కొత్త న్యాయమూర్తి ప్రమాణ స్వీకారం

హైద్రాబాద్, డిసెం 10

ఇటీవలి వరకూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు రిజిస్ట్రార్‌గా ఉండిన శ్రీ కె.వి.ఎల్. నరసింహం నిన్న హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా ప్రమాణం స్వీకరించారు.

ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. చంద్రారెడ్డి తన చాంబర్‌లో ఆయనచే ప్రమాణ స్వీకారం చేయించారు.

శ్రీ నరసింహం ఒక సంవత్సరం కాలానికి అదనపు జడ్జిగా నియమించబడినారు.

అడ్వకేట్ జనరల్ శ్రీ దువ్వూరి నరసరాజు, కొత్త న్యాయమూర్తికి స్వాగతం చెబుతూ న్యాయవాదిగా, ఆ తరువాత సెషన్స్ జడ్జిగా ఆయన సేవల్ని ప్రస్తావించి ఆయన హైకోర్టు న్యాయమూర్తిగా ఉండటం భాగ్యమన్నారు.

శ్రీ నరసింహం స్వాగతానికి కృతజ్ఞతలు తెలుపుతూ తన, బాధ్యతా నిర్వహణలో బార్ పూర్తిగా సహకరించగలదనే ఆశాభావాన్ని వెలిబుచ్చారు.

శ్రీ నెహ్రూ నూతన మైనపు ప్రతిమ

లండన్, డిసెం 10

లండన్‌లోని సుప్రసిద్ధమయిన మేడమ్‌తుస్సాద్ వాక్స్‌వర్క్స్ కంపెనీ, భారత ప్రధాని శ్రీ నెహ్రూ ఈసారి బ్రిటన్ వచ్చినప్పుడు ఆయన మైనపు ప్రతిమ నొకదానిని కొత్తగా తయారు చేయటానికి సంకల్పించుతున్నది. 1952లో చేయబడిన నెహ్రూ ఇప్పటి ప్రతిమ, వారంరోజుల క్రిందట ప్రదర్శననుండి ఉపసంహరించి వేయబడింది. "చైతన్యస్ఫూరితము, మనోహరము" అయిన శ్రీ నెహ్రూ వ్యక్తిత్వాన్ని ఈ ప్రతిమ ఖచ్చితంగా ప్రతిబింబింప జేయటంలేదని కొంతమంది ప్రేక్షకులు చెప్పటంతో, నూతన ప్రతిమను తయారుచేయటానికి సంకల్పించటం జరిగింది. ప్రతిమ తయారు చేయటానికి మామూలుగా ఆ వ్యక్తి కనీసం 45 ని. ల "సిట్టింగ్" ఇవ్వాలి. ఈ కాలములో 30, 40 మధ్య ముఖం కొలతలు తీసికోబడుతాయి. "స్కెచ్"లు తయారుచేస్తారు. ప్రతికోణంనుంచీ ముఖం ఛాయాపటములు తీస్తారు. ఆ తర్వాత ప్రతిమను తయారు చేయటానికి సుమారు మూడు నెలలుపట్టుతుంది.

సంయుక్తరాజ్య సమితి ప్రత్యేక కమిటీకి ఇండియా ఎన్నిక

న్యూయార్కు, డిసెం 10

తమ పాలిత ప్రాంతాలలోని పరిస్థితుల ఏయే దేశాలు సమితికి నివేదించాలో నిర్ణయించవలసిన స్పెషల్ కమిటీకి భారతదేశము ఎన్నికైనది.

మొగల్ గార్డెన్స్‌లో ఉదయవిహారం

ఇండియా యునైటెడ్ స్టేట్సు అధ్యక్షులచే

కొత్తఢిల్లీ, డిసెంబరు 10

ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ నేటి ఉదయం రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్‌ను కలిశారు. ఇరువురు పరిహేను నిముషాలసేపు కలసి ఉన్న తర్వాత తమ సిబ్బందితో నడచి మొగల్ గార్డెన్స్‌కు వెళ్ళారు. ఉదయపు మంచు బిందువులతో తడిసిన మొగల్ గార్డెన్స్‌లోని పచ్చిక బయళ్ళు చాలా ఆకర్షకంగా ఉన్నాయి. ఉదయపు విహారానికై ఈతోటకు వచ్చిన ఇరుదేశాల అధ్యక్షులలో ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ తొలుత రాజేంద్రప్రసాద్‌కు తనకుమారుడు మేజర్ జాన్ ఐసెన్‌హోవర్‌ను వరసనల్ సెక్రెటరీ జేమ్స్ హాగర్తిని ఫిజిషియన్ మేజర్ జనరల్ హోవార్డు ఎమ్. సిండర్‌ను, వైట్‌హౌస్ స్టాఫ్ సెక్రెటరీ బ్రిగేడియర్ జనరల్ అండ్యు జె. గుడ్‌పాస్టరును పరిచయం చేశారు. తర్వాత భారతాధ్యక్షులు శ్రీ ప్రసాద్ ఐసెన్‌హోవర్‌కు తన కార్యదర్శి ఎ. వి. పాయ్‌ను సైనిక కార్యదర్శి మేజర్ జనరల్ హరినారాయణసింగ్‌ను ప్రెస్ సెక్రెటరీ జె. ఎల్. చంచాను పర్సనల్ సెక్రెటరీ శ్రీమతి జ్ఞానవతి దర్బార్‌ను పరిచయం చేశారు. మొగల్ గార్డెన్స్‌లో ప్రత్యేకంగా అమర్చబడిన షామియానాక్రింద ఇరుదేశాలఅధ్యక్షులు వాషింగ్‌టన్‌లోని భారత రాయబారి ఎమ్. సి. ఛాగ్లా ఇండియాలో అమెరికన్ రాయబారి ఎల్స్‌వర్తుబంకర్ తమ సిబ్బందితో కలసి తేనీరు సేవించారు.

ప్రెసిడెంట్ ప్రసాద్ కోర్కెపై ఐసెన్‌హోవర్ ప్రసాద్ వెంట ఒక సుందరమైన గదిలోనికి వెళ్ళారు. అక్కడ భారతదేశంనుండి అమెరికా అధ్యక్షునికి బహూకరించుటకై పెక్కు వస్తువులు ఉంచబడినవి. వాని లో ప్రధానమైన దానినిచూచి ఐక్ చాలా ముగ్ధుడయినాడు. అది చందనపు చెక్కపై దంతపు నగిషి పనితనముతో చెక్కబడిన కురుక్షేత్ర యుద్ధదృశ్యం. కృష్ణుని సలహాపై అర్జునుడు కర్ణుని వధిస్తున్నట్టిది. కర్ణుడు రథం కూలిపోగా తనధనుర్బాణాలతో నేలపై నిలబడి ఉంటాడు. అర్జునుడు కృష్ణుడు చెప్పేది ఆలకిస్తూ ఉంటాడు. ఇది ఆరున్నర అడుగుల పొడవు రెండున్నర అడుగుల ఎత్తుగల చిత్రం.

ఈచిత్రపు విశిష్టతను అందలి కళాఘట్టాన్ని రాష్ట్రపతి ప్రెసిడెంటు ఐసెన్‌హోవర్‌కు వివరించి చెప్పారు. చెడుపై మంచి విజయం సాధించుటకు ఇది చిహ్నమని అర్జునునికి గురువుగా మిత్రుడుగా శ్రీకృష్ణుడు తోడ్పడి ధర్మానికి విజయాన్ని చేకూర్చారని తెలిపారు. తాము దీనిని ఒక నెల రోజుల క్రితమే సెలక్టుచేసి ఉంచామని మైసూర్ రాష్ట్రానికి చెందిన ప్రఖ్యాత కళాకారుడు సాంచా ఎ. పెట్ చెక్కిన చిత్రమిదని పథ్నాలుగు నెలలు ఈ చిత్రమును తయారు చేయడానికి పట్టినదని చెప్పారు. ఈబహుమతులలో ఐసెన్‌హోవర్ కుమారునికి, కోడలుకుగూడా కొన్నికలవు.

కాచిగూడా మండలకమిటీ

హైద్రాబాద్, డిసెం 10

కాచిగూడా మండల కాంగ్రెసు కమిటీకి తోట్లాభవన్‌లో నిన్న ఎన్నికలు జరిగి దిగువవారు ఎన్నికయ్యారు:

కె. ప్రేంరాజ్ యాదవ్ (అధ్యక్షుడు), మహ్మద్ హైదర్ (ఉపాధ్యక్షుడు), పి. బాలారాం (కార్యదర్శి), కె. వీరయ్య (కోశాధికారి), ఎం. యాదయ్య, సర్సింగ్ ప్రసాద్ జైస్వాల్, మహ్మద్ సుల్తానుద్దీన్, ఎం. బాలరాజ్ (సభ్యులు).

గోలకొండ మండల కాంగ్రెసు లంగర్‌హౌస్ యూనిట్ నం. 6 ఎన్నికలు

హైద్రాబాద్, డిసెం 10

గోల్కొండ మండల కాంగ్రెసు యూనిట్ నం. 6 లంగర్‌హౌస్‌నుండి జరిగిన ఎన్నికల్లో ఆకుల చెన్నయ్య, ఆకుల రంగయ్య, దశరథరావు, జి. కృష్ణారెడ్డి పోటీ చేయగా బి. కృష్ణారెడ్డికి 49 ఓట్లు, శ్రీ దశరథ్ రాంకు 48 ఓట్లు వచ్చి గెలుపొందారు.

ముషీరాబాదు మండల్ కాంగ్రెసు కమిటీ ఎన్నికలు

హైద్రాబాద్, డిసెం 10

ముషీరాబాదు మండల్ కాంగ్రెసు కమిటీ ఎన్నికలలో ఈ దిగువ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శ్రీగంటి లక్ష్మీనారాయణ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు.

అధ్యక్షులు: టి. వెంకట్రామయ్య జోషి, ఉపాధ్యక్షులు: వి. సోమలింగం, కార్యదర్శి: పి. బలవంత్ రెడ్డి, కోశాధిపతి: శ్రీ పి. యస్. స్వామి. కార్యవర్గ సభ్యులు: జి. అబ్బ సాయులు, యమ్. వెంకటేశ్వరులు, మహ్మద్ నాసిరుద్దీన్, వి. గణేశ్, బి. మల్లయ్య.

గ్రామాభ్యుదయానికి అంతాకలసి పనిచేయాలి

శ్రీ విజయ భాస్కరరెడ్డి విజ్ఞప్తి

ఆళ్ళగడ్డ, డిసెం 10

సమితి సభ్యులంతా ఐక్య భావముతో కలసిమెలసి గ్రామాభ్యుదయానికై కృషిచేయాలని జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ కె. విజయభాస్కరరెడ్డి, ఎం.ఎల్.ఏ. గత 5 వ తేదీన రుద్రవరము పంచాయతీ సమితికి ప్రారంభోత్సవం చేస్తూ అన్నారు.

పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ యర్రగుడిడిన్నె తిమ్మారెడ్డి అతిథులకు స్వాగతము తెల్పుతూ జిల్లా పరిషత్తు అధ్యక్ష, ఉపాధ్యక్షులు శ్రీ విజయ భాస్కరరెడ్డి, మద్దూరు సుబ్బారెడ్డి గార్లకు స్వాగతపత్రము సమర్పించారు.

తర్వాత పంచాయతీ సమితి ముఖ్య కార్యనిర్వహణాధికారి శ్రీ కె. యన్. గోపాలరావు రుద్రవరము బ్లాకులో జరిగిన అభివృద్ధి పనులు, తదితర విషయాలను గురించి తెల్పారు.

ఈసందర్భములో ఏర్పాటు చేసిన బహిరంగసభకు జిల్లాకాంగ్రెసు అధ్యక్షులు శ్రీ యం. సుబ్బారెడ్డి అధ్యక్షతవహించారు. ప్రారంభంలో శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్య (ఎం.పి.) శ్రీ సి.పి. తిమ్మారెడ్డి (ఎం.ఎల్.ఏ.) ఆళ్ళగడ్డ సమితి అధ్యక్షులు శ్రీ పి. పుల్లారెడ్డి పంచాయతీ సమితుల బాధ్యతలను గురించి విశదీకరించారు.

చాగలమర్రిలో సన్మానం

ఆళ్ళగడ్డతాలూకా చాగలమర్రిలో శ్రీ యస్. రోశిరెడ్డి జిల్లాపరిషత్తు అధ్యక్ష, ఉపాధ్యక్షులు శ్రీయుతులు కె. విజయ భాస్కర రెడ్డి, మద్దూరు సుబ్బారెడ్డి, రుద్రవరము సమితి అధ్యక్షులు శ్రీ జి. తిమ్మారెడ్డి, ఆళ్ళగడ్డ సమితి అధ్యక్షులు శ్రీ పి. పుల్లారెడ్డి గౌరవార్థమై గొప్ప సన్మానసభ చాగలమర్రి హైస్కూలు ఆవరణలో శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్య (ఎం.పి) అధ్యక్షతన ఏర్పాటు చేశారు. మీదివేముల మద్దికెరల్లోకూడ సన్మానము జరిగింది.

శిల్ప కళాకారునికి సన్మానం

గుమ్మపరమానుదిన్నె శిల్ప కళాకారులు శ్రీయుతులు వీరభద్రాచారి, పోతులూరయ్యగార్లకు స్థానిక ఆర్యవైశ్య సంఘము శ్రీ బైసాని బాలసుబ్బయ్య అధ్యక్షతన శ్రీ కన్యకాపరమేశ్వరి ఆలయములో సమావేశమైరు. 500 లు బహుమాన రూపకముగా సన్మానముచేశారు. పలువురు శిల్పకళాకారులు చేసిన వృత్తిని పొగడుతూ "ప్రాణములేని శిల్పులు" అన్నారు.

తర్వాత ప్రభుత్వము ఇలాంటికళాకారులకు తగుప్రాధాన్యమునిచ్చి, చేతివృత్తులను పెంపొందించాలని సూచించారు. కళాకారులు తమకుచేసిన సన్మానానికి తగురీతిని సమాధానము యిచ్చారు. (మా.వి.)

ఉస్మానియా స్నాతకోత్సవం

హైద్రాబాద్, డిసెం 10

ఉస్మానియా విశ్వవిద్యాలయం స్నాతకోత్సవం 1960 జనవరి 31 వ తేదీ ఆదివారంనాడు జరుగుతుంది. కేంద్రసాంస్కృతికవ్యవహారాలమంత్రి ప్రొ॥ హుమాయూన్ కబీర్ స్నాతకోపన్యాసమిస్తారు.

సిద్దిపేటప్రభుత్వోపాధ్యాయ సంఘం

సిద్దిపేట, డిసెం 10

సిద్దిపేట సమితి (సెక్టర్) ప్రభుత్వోపాధ్యాయుల సంఘము ఎన్నికలు 6వ తేదీన జరిగినవి. ఈ క్రింది కార్యవర్గం ఎన్నికయినది:-

కె. రాజయ్య (అధ్యక్షులు), జి. రామచంద్రారెడ్డి (ఉపాధ్యక్షులు), వి. కృష్ణమూర్తి (కార్యదర్శి), పి. వి. బ్రహ్మయ్య (సహాయ కార్యదర్శి), జి. గట్టయ్య (కోశాధికారి).

న్యూయార్కు పత్తి

న్యూయార్క్,	డిశంబర్	11
ప్రారంభం	33.	09
ముగింపు	33.	04

శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి లోకసభకు హాజరు

న్యూఢిల్లీ, డిసెం 10

వాణిజ్యపరిశ్రమలమంత్రి శ్రీలాల్ బహదూర్ శాస్త్రి ఈ మధ్య జబ్బుపడి కోలుకొన్న తర్వాత నేడు లోకసభకు హాజరయినప్పుడు పలువురు అభినందనల తెలిపారు. శ్రీశాస్త్రి ఆరోగ్యాన్ని కోలుకొన్నందుకు స్పీకర్ అనంతశయనం అయ్యంగార్ తమ హర్షాన్ని వెలిబుచ్చారు.

కొలంబియన్ ఎయిర్ లైనర్‌కు ప్రమాదం

కొలంబియా, డిసెం 10

43 గురు ప్రయాణీకులు, ముగ్గురు వైమానికులుగల కొలంబియన్ ఎయిర్ లైనర్ పనామాకు దూరంగా ఒక దీవిలో కూలిపడినది. ఇందలి ప్రయాణీకులలో ఏ ఒక్కరూ బ్రతికి ఉన్నజాడ కాన్పించడము లేదు. ఈ విమానము సాన్ ఆండ్రెస్ దీవినుండి ఉత్తరకొలంబియాలోనికార్టాగెనాకు వెళ్ళుతూఉండగాఈప్రమాదంజరిగినది.

ముగ్ధులైన ప్రేక్షకులందరు అత్యద్భుతమైన పౌరాణిక చిత్రమని పొగడుచున్నారు.

హోమి వాడియా సమర్పించు

బసంత్ పిక్చర్స్ వారి

హనుమాన్ పాతాళ విజయం

(అహి మహిరావణుల వధ)

(తెలుగు)

మాటలు-పాటలు: ... డైరెక్షన్ ... మ్యూజిక్ ...
శ్రీ శ్రీ. బాబూభాయి మిస్త్రీ. విజయభాస్కర్.

ప్రభాత్ హైద్రాబాద్. అలంకార్ సికింద్రాబాద్.

ఆటల సమయములు: 3-0-, 6-30 మరియు 9-30 గం॥

నేటినుండి: లక్ష్మి వరంగల్.

ఫ్రీలు, కాంప్లిమెంటరీలు చెల్ల నేరవు.

చిత్రా విడుదల.

నేడే చూడండి!

నేడే చూడండి!



సాగర్ హైద్రాబాద్. | రాజేశ్వర్ సికింద్రాబాద్.

ఆటలు: 2-30, 6-0 మరియు 9-30 గం॥

మార్కండేయ - వరంగల్.

(Trupix) ఈస్టు ఇండియా విడుదల.

నేడే మహత్తరమైన విడుదల

చలనచిత్రరంగములో ఒక నూతనాధ్యాయమును సృష్టించిన గొప్ప చిత్రము.

CECIL B DEMILLE'S
"THE TEN COMMAND MENTS"

* దిటెన్ కమాండ్‌మెంట్స్ *

టెక్నికలర్, విస్టావిజన్ ప్యారమౌంట్ పిక్చర్

తా॥ చార్లటన్ హెస్టన్, యల్ బ్రెన్నర్, అనిబాక్స్‌టర్, ఎడ్వర్డ్. జి. రాబిన్‌సన్, దిబ్రాపాబిట్ & జాన్ డెర్క్.

దర్శకత్వం- సిసిల్ బి. డిమిల్.

దీపక్ మహల్- హైద్రాబాద్, ఫోన్: 2697.

ప్రతిరోజు 2 ఆటలు: 5-00 & 9-15.

ఆదివారము మరియు సెలవు రోజులలో ఉ॥ 10-30 గం॥ ఆట.

ప్రవేశరుసుము: బాక్స్ రు. 3-50, రిజర్వు రు. 3-00, స్పెషల్ రు. 2-50, మొదటి తరగతి రు. 1-30 & రెండవ తరగతి రు. 0-78 న. పై

స్త్రీలకు: మొదటి తరగతి రు. 1-80 & రెండవ తరగతి రు. 0-90 న. పై.

హెచ్చు తరగతులకు ఉదయం 11-0 నుండి 1-0 గం॥ వరకు అడ్వాన్సు బుకింగ్.

కాంప్లిమెంటరీలు చెల్లనేరవు.

(Nima)

2 ఇండ్ల గొప్ప వేలం

నారాయణగూడలో చేసేశ కార్యాలయమునకు ఆనుకొని యున్న రెండు ఇండ్లు నెంబర్లు 5-3-720 మరియు 763, స్థల వైశాల్యము 700 & 500 చ. గజములలో కాంపౌండ్‌తో అధునాతన సౌకర్యములు గలిగి యున్న రెండు ఇండ్లు 13-12-59 ఆదివారం ఉ॥ 10-00 గం॥ వేలం వేయబడును.

గఫూర్ & సన్స్
ఆక్షనీర్స్
చత్తాబజార్, హైద్రాబాద్.
Nima.

నేడే చూడండి!

శభాష్ రాముడు

తా॥ రామారావు, సావిత్రి.

జగత్ టాకీస్ - సైదాబాదు

నేడు 3-00, 6-00, 9-30 గం॥

ఉత్తమ సందేశమునిచ్చు గొప్ప చిత్రం.
జెమినీ వారి

పైగామ్

హిందీ

జమ్‌ఖుద్ హైద్రాబాదు.
అజంతా సికింద్రాబాదు.
అశోక్- నిజామాబాద్
లిబర్టీ- నాందేడ్
విజయ- లాతూర్
(Bahar)

10 వ సంయుక్త వారం!

సాహితి ఆర్టు ప్రొడక్షన్స్

బండరాముడు

(తెలుగు)

తా॥ ఎన్. టి. రామారావు, సావిత్రి, హేమలత, సూర్యకాంతం, రాజనాల, రమణారెడ్డి, రేలంగి,

రీగల్ - హైద్రాబాదు.
రహత్ - ముషీరాబాదు

ఆటలు:-
2-30, 6-00, 9-30 గం॥

ప్రభాత్ - నిజామాబాదు.
భారత్ - మహబూబ్‌నగర్

పూర్ణ విడుదల.

(Nima)